


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

బుధవారం 26 నవంబర్ 2025

పేజీలు - 08


# సిఐపై వేటు

**విఆర్‌కు వన్‌టౌన్ సి.ఐ. తిమ్మారెడ్డి**

**కేసు బాధ్యతలు డి.ఎస్.పి అప్పగింత**

**ఎస్పీ నచికేత్ విశ్వనాథ్**

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కేసును సరైన రీతిలో విచారణ చేయని కారణంగా ప్రొద్దుటూరు వన్ టౌన్ సిఐ తిమ్మారెడ్డి వి.ఆర్.కు పంపినట్లు జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. వన్ టౌన్ పరిధిలో తీవ్రమైన ఆర్థిక నేరంపై వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని, సంబంధిత స్టేషన్ సి.ఐ ఎం. తిమ్మారెడ్డి కేసును సరైన రీతిలో విచారణ చేయక పోవడం వల్ల విచారణ తీరుపై అనేక వర్గాలనుండి తీవ్రమైన విమర్శలు వచ్చాయని, ఈ విమర్శల తీవ్రత దృష్ట్యా, పోలీసుల విచారణ లోపాలపై లోతైన విచారణ చేపట్టడం జరుగుతుందని వివరించారు. సరైన విచారణ నియమాలు పాటించని వన్ టౌన్ సి.ఐని వి.ఆర్ పంపించినట్లు తెలిపారు. కేసు సమగ్ర దర్యాప్తునకు ప్రొద్దుటూరు డి.ఎస్.పి భావన కి బాధ్యతలు ఇవ్వడం జరిగిందన్నారు.


## ఎర్రచందనం కేసులో నలుగురుకి
# ఆరు నెలలు జైలు



2లో

**ఎర్రగుంట్ల,మేజర్‌న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో నలుగురు ముద్దాయిలకు ఆరు నెలలు సాధారణ జైలు శిక్ష, ఒక్కొక్కరికి

## చంద్రబాబు పాలనలో..
# రైతుల పరిస్థితి దుర్భరం



**వ్యవసాయ రంగాన్ని పట్టించుకోని కూటమి ప్రభుత్వం**

**మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి**

**పులివెందుల, మేజర్‌న్యూస్:** చంద్రబాబు పాలనలో రైతుల పరిస్థితి మరి దారుణంగా ఉందని, వ్యవసాయ రంగాన్ని చంద్రబాబు పట్టించుకోకుండా రైతులు ఆదుకోవడంలో కూటమి సర్కార్ పూర్తిగా విఫలమైందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

పులివెందుల మూడు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం పులివెందులలోని భాకరాపురంలో ఉన్న జగన్ క్యాంప్ కార్యాలయాన్నిమాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల మూడు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం పులివెందులలోని భాకరాపురంలో ఉన్న జగన్ క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజలను ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజా సమస్యలను విన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పరిస్థితి దారుణంగా ఉంటే రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ..మిగతా 2పేజీలో

# భారీగా సెల్‌ఫోన్ల రికవరి

**సుమారు రూ.1కోటి 86లక్షల విలువైన 702 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగింత**

**ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్**



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** దొంగతనానికి గురైన సెల్ఫోన్లను రికవరీ చేసేందుకు కడప జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నెట్‌వర్క్ నిఘా, డేటా విశ్లేషణా పద్ధతులు ఉపయోగించి భారీ స్థాయిలో మొబైల్ ఫోన్లు రికవరీ చేశారని జిల్లా ఎస్పీ నచ్చితే విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రికవరీ అయిన మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరిదైనా మొబైల్ చోరీకి గురైనప్పుడు సెంట్రల్ ఈక్విప్మెంట్ ఐడెంటి రిజిస్టర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఇప్పటివరకు పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా, మొత్తం 702 మొబైల్ ఫోన్లు రికవరీ చేయబడింది, వీటి విలువ సుమారు రూ. 1,86,00,000 వేల రూపాయలు అన్నారు. ఇప్పటి వరకు ఏడు విడతల్లో మొత్తం రూ.11,06,00,000 రూపాయల విలువైన 5372 మొబైల్ ఫోన్లు రికవరీ చేయబడ్డాయి తెలిపారు. ఆపరేషన్ మొబైల్ ఫీల్డ్ ద్వారా విజయవంతమైన ఆపరేషన్‌కు అధునాతన డిజిటల్ ఫోరెన్సిక్స్, జిపిఎస్ ట్రాకింగ్, ఐఎంఈఐ ట్రేసింగ్, సైబర్ నిఘా టూల్స్ కారణమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్‌కి
# దూరంగా ఉండాలి

**పోలీస్ కళా జాగృతి బృందం నాటక ప్రదర్శన**

**తల్లిదండ్రుల ఆశయాల సాధనకు కృషి చేయాలి**

**ఎస్ఐ పెద్ద ఓబన్న**




**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్‌లో, జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం పోలీస్ కళా జాగృతి బృందం ఆధ్వర్యంలో యువతా మేలుకో' పేరిట అవగాహన నాటక ప్రదర్శన నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని ఇన్‌చార్జ్ జి. నరసరామ్ మరియు వారి బృందం నిర్వహించారు, ఈ సందర్భంగా వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన వ్యసనం, పిల్లలు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు విద్యపై దృష్టి పెట్టాలి, మత్తు పదార్థాల వినియోగం, విక్రయం, ఆశ్రయం కల్పించడం వంటి నేరాలకు సంబంధించిన చట్టపరమైన శిక్షలను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలన్నారు, ఏదైనా సమాచారం తెలిసిన వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1972 కు ఫోన్ చేసి తెలియజేయాలి అన్నారు, మదర్ థెరిసా ..మిగతా 2పేజీలో

## వైకాపా, టీడీపీలు
# రైతు శత్రువులు

**డా.ఎన్.తులసిరెడ్డి**

7లో



# చంద్రబాబుపాలనలో రైతుల పరిస్థితి దుర్భరం

(మొదటి పేజీ తరువాయి)

లేకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. 600 కోట్లు ఇన్‌ఫుట్ సబ్సిడీ చెల్లించాల్సి ఉన్నా చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అన్నదాత సుఖీభవ కింద కూటమి సర్కార్ 40 వేల గాను ఇచ్చింది నామమాత్రమేనన్నారు. అన్నదాత సుఖీభవ కింద కూటమి సర్కార్ రెండు సంవత్సరాల కాలంలో 40 వేల గాను ఇచ్చింది పదివేల రూపాయలు మాత్రమే అన్నారు. పైగా ఏడు లక్షల మంది రైతులు ఈ పథకానికి దూరం చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబుపాలనలో రెండు ఖరీఫ్ సీజన్లో సాగు విస్తీర్ణం పడిపోయింద అన్నారు. గిట్టుబాటు ధరలు కూడా లేవన్నారు రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం వైద్య రంగాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. వైద్య విద్యార్థులపై ప్రభుత్వం నిర్లక్ష్యం చెస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలను తీసుకొస్తే చంద్రబాబు నాయుడు మెడికల్ కళాశాలను అందుబాటులోకి తీసుకురాకుండా ప్రైవేట్ పరం చేయడం చాలా దారుణమ న్నారు. మెడికల్ కళాశాలకు రావలసిన 50 సీట్లు కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా కోల్పోయామన్నారు. చంద్రబాబు గతంలో పంటలకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించిందని ఇప్పుడు రైతులే కట్టాలని



ప్రభుత్వం ఆదనపు భారం మోపుతుందన్నారు. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా మద్దతు ద్వారా చెల్లించి సకాలంలోనే ధాన్యం కొంటే నేడు దళారులపై ఆధారపడాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు తక్షణమే ఇన్పుట్ సబ్సిడీ అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు కార్యక్రమంలో కడప ఎంపీ వై ఎస్ అవినాష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా సెల్‌ఫోన్ల రికవరి

(మొదటి పేజీ తరువాయి)




**మొబైల్ దొంగతనం జరిగినప్పుడు తక్షణం పాటించండి:**

బ్యాంకు ఖాతాలను తక్షణమే బ్లాక్ చేయించాలి. సిమ్ కార్డ్ నెంబర్‌ను ఆలస్యం చేయకుండా డిసేబుల్ చేయించుకోవాలి. గూగుల్ పే,ఫోన్ పే వంటి ఆర్థిక యాప్‌లకు, అప్లికేషన్ లను 2-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ లేదా బయోమెట్రిక్ సెక్యూరిటీ వినియోగించాలి. మొబైల్ పోయిన తక్షణమే గూగుల్/ ఆపిల్ ఐడి బ్యాంకింగ్ యాప్స్, వాట్సాప్, మెయిల్, సోషల్ మీడియా వంటి వాటి యొక్క పాస్వర్డ్ మార్చుకొనవలెను. ఆండ్రాయిడ్ ఫోన్లకు: ఫైండ్ మై డివైస్, ఐఫోన్‌లకు: ఫైండ్ మై ఐఫోన్ ఫోన్‌ను ట్రాక్ చేయడం, రింగ్ చేయడం, లాక్ చేయడం, లేదా డేటా డిలీట్ చేయడం చేయొచ్చు. మీ మొబైల్ పోయిన /దొంగతనం అయితే వెంటనే వాట్సాప్ నెంబర్: 9392941541కు కాల్‌చేసి వివరాలు తెలుపవచ్చు. సైబర్ క్రైమ్ మోసాలకు గురి అయిన వెంటనే 1930కు కాల్ చేసి తెలపాలని వివరించారు. సెకండ్ హ్యాండ్ ఫోన్లు కొనేటప్పుడు సెల్ఫోన్ బాక్స్, అమ్మే వ్యక్తి గురించి పూర్తిగా జాగ్రత్తలు తీసుకోవాలని లేని పక్షంలో సైబర్ క్రైమ్ కు గురవుతారని జిల్లా ఎస్పీ తెలిపారు. సైబర్ క్రైమ్ బృందాన్ని అభినందిస్తూ, ఈ రికవరీ ఆపరేషన్‌లో ముఖ్యంగా పనిచేసిన ఇన్స్పెక్టర్, ఎ.మధు మల్లేశ్వర రెడ్డి, టి.ఖాదర్ బాష, అమర్నాథ్ రెడ్డి, కె. శ్రీనివాసులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కే. ప్రకాష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రచందనం కేసులో నలుగురుకి ఆరు నెలలు జైలు


(మొదటి పేజీ తరువాయి)

రూ.2 వేలు జరిమానా విధిస్తూ ఎర్రచందనం తిరుపతి కోర్టు జడ్జి ఏ.నరసింహ మూర్తి మంగళవారము తీర్పు ఇచ్చారని స్థానిక సీఐ విశ్వనాథరెడ్డి తెలిపారు. కేసు వివరాలు మేరకు 2014 సెప్టెంబర్ 21న పట్టణ పరిధిలోని ప్రొద్దుటూరు రోడ్డు వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్ట్ వద్ద 6 ఎర్రచందనం దొంగలను అక్రమ రవాణా చేస్తున్న నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ టౌన్‌కు చెందిన సంపంగి రఘురాం, చంద్రగిరి మండలం కొత్తపేట గ్రామంలోని గాండ్ల వీధికి చెందిన భూపాలం నాగరాజు, తిరుపతి టౌన్ మంగళం గ్రామం బిటిఆర్ కాలనీకి చెందిన పోలిశెట్టి చంద్రశేఖర్, తిరుపతి అర్బన్‌లోని ప్రకాశం రోడ్డు ఇందిరా నగర్‌కు చెందిన కొర్లకుంట తారకరామిరెడ్డిలను ఎర్రగుంట్ల పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. నేరం నిరూపణ కావడంతో నలుగురికి ఆరు నెలలు జైలు శిక్ష ఖరారు చేశారు. ఈ కేసును తిరుపతి ఎర్రచందనం ప్రత్యేక కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అమర్ నారాయణ వాదించారు. కేసు నిరూపణకు కృషిచేసిన సీఐ విశ్వనాథ్ రెడ్డి, తిరుపతి కోర్టు లైసెన్స్ అధికారి హెడ్ కానిస్టేబుల్ సుబ్బయ్య, హెూంగార్డ్ పుష్పరాజులను ఉన్నతాధికారులు అభినందించారు.

## నేచురల్ ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన

**యూరియా అధిక వాడకం మానండి**

**భూమి రక్షణే లక్ష్యం.. రైతన్న నీకోసం, ప్రోగ్రాం అధికారులు ప్రచారం**



**వల్లూరు మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతన్న నీకోసం ప్రోగ్రాంలో భాగంగా నేచురల్ ఎరువుల వాడకం ప్రోత్సహించేందుకు వల్లూరు మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు, యూరియా అధికంగా వాడటం వల్ల భూమి సారవంతత దెబ్బతిని పంటలకు నష్టం కలిగే అవకాశాలు ఉన్నాయని రైతులకు వివరించారు, వల్లూరు మండలంలోని చిన్న నాగిరెడ్డిపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి పాంప్లెట్‌లు అందజేసారు, నేచురల్ ఎరువులు వాడటం ద్వారా భూములు ఆరోగ్యంగా ఉండి పంటలు మెరుగ్గా పండుతాయని రైతులకు సూచించారు, యూరియా అధిక వినియోగం వల్ల భూమి చెడిపోవచ్చని స్పష్టంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ రిషిత, అనిమల్ హస్బెండ్రీ %డ% వెటర్నరీ అసిస్టెంట్ ధర్మ తేజ, వీఆర్వో వినయ్ కుమార్, వల్లూరు మండల రైతు అధ్యక్షులు ఎల్లప్పగారి రామచంద్రారెడ్డి, బూత్ ఇంచార్జ్ సి వెంకట సుబ్బారెడ్డి, సి. హరినాథరెడ్డి గ్రామంలో రైతులు పాల్గొన్నారు..

# సంస్కృతి ప్రతిభంబించే నిర్మాణం

**పురాతన శిల్పకళ నైపుణ్యం**
**వెల్లాలలోఆలయ పునః నిర్మాణం**



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** జిల్లాలోనేతలమానికంగా పుణ్యక్షేత్రమైన వెల్లాలలో శ్రీ సంజీవరాయస్వామి ఆలయ పునః నిర్మాణం గ్రానైట్ రాయితో అత్యంత అద్భుతంగా శిల్పుల నైపుణ్యంతో పనులు చేపడుతున్నారు పురాతన శ్రీ సంజీవ రాయస్వామి వారి విగ్రహాన్ని కదపకుండా ఆలయ నిర్మాణం పనులు జరుగుతున్నాయి ఇప్పటికే ఆలయ నిర్మాణం పనులు పైకప్పు వరకు వేగవంతంగా పూర్తయ్యాయి ఈ ఆలయ పునఃనిర్మాణానికి దేవదాయ శాఖ సిజిఎఫ్ నిధులు రూ3.55 కోట్లు మంజూరు చేసింది ఆ నిధులతో సంబంధిత గుత్తేదారు పనులు చేపడుతున్నాడు డిసెంబర్ నెల చివరికి గ్రానైట్ రాయి పనులు దాదాపుగా పూర్తి చేయనున్నారు గర్భగుడి అంతరాలయం మండపం నాలుగు గ్రానైట్ రాతి స్తంభాలను నెలకొల్పారు ఇక గర్భగుడి పై ఎర్ర ఇటుకలతో 29 అడుగుల రాజగోపురం మండపంమూడు వైపులా చుట్టూ రాయితో కొడంగి 13 అడుగుల చిన్న రాజగోపురం నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉంటుంది ఆలయ పునః నిర్మాణం పూర్తి అయితే చూడ చక్కగా అద్భుతంగా ఈ ఆలయ నిర్మాణం గోచరిస్తుంది ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి కృషితో శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ పునః పుర్మాణానికి దేవదాయ శాఖ రూ4. కోట్ల నిధులు మంజూరు చేయించారు అందులో దేవాలయం కాంట్రిబ్యూషన్ కింద రూ80 లక్షలు చెల్లిస్తారు ఈ ఆలయ పునః నిర్మాణం ప్రక్రియ వేగవంతంగా జరుగుతోందిఅందుకు అనుగుణంగా దాతలు ముందుకు వచ్చి కాంట్రిబ్యూషన్‌కు పెద్ద ఎత్తున విరాళాలు అందజేస్తున్నారు.

## రెండవ రోజున రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఇంటింటా ప్రకృతి వ్యవసాయ అవగాహన



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** రైతన్నా మీకోసం కార్యక్రమం లో కలసపాడు మండలం చెన్నుపల్లె పంచాయితీ ఆర్‌యస్‌కేలో స్టేట్ పర్సన్ ఆదిత్య రామ్ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతన్నా మీకోసం కార్యక్రమం బాగంగా రైతులకు ముఖ్యంగా మనం పి.పి. పండించే పంటల గురించి,మనం తీసుకునే ఆహారం, భూమి ఆరోగ్యం గురించి వివరించారు మరి ముఖ్యంగా ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటిస్తున రైతులు వరి సాగు చేస్తున్న వారీ పొలాలు బీడు భూములు ఉండరాదు వరి పంట అయిపోయిన వెంటనే బహు ధాన్య సాగు చేసుకోవాలి వాటి వలన భూమికి సారవంతం పెరుగును అలాగే ప్రధాన పంట సాగు చేసే రైతులు ఒకే పంట సాగు చేయకుండా వివిధ రకాల పంటలు సాగు చేయాలి అని సీడ్ కీట్స్‌పైన అవగాయన కల్పించారు ఈ కార్యక్రమంలో ప్రతి రైతుల కుటుంబం వద్దకు వెళ్ళి ప్రభుత్వం తీసుకున్న మంచి పథకాలు వివరిస్తూ ప్రకృతి వ్యవసాయం ముందుకు తీసుకువెళ్లాలి అని వివరించారు. డివిజన్ ఇంచార్జి శ్రీలక్ష్మి మాట్లాడుతూ రైతన్నా మీకోసం కార్యక్రమంలో చెన్నుపల్లె గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానాలు గురించి రైతులకు కషాయాల పైన శిక్షణ ఇవ్వడం జరిగినది ఈ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటించని రైతులతో మాట్లాడి ఈ సంవత్సరం లో గ్రామం లో ఉన్న రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటించాలి అని సూచనలు అందించారు. అలాగే యూనిట్ ఇన్చార్జి రామకోటి ద్రవ జీవామృతం పైన రైతులకు డెమో చేసి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ అసిస్టెంట్ వీరయ్య, వీఆర్వో, నాగూర్ వలి, వివిఎ రాంమోహన్, యన్‌యఫ్‌యఫ్ నరసింహారెడ్డి, యంటి శ్రీలక్ష్మి, యూనిట్ ఇంచార్జ్, రామకోటి, ఐసీ ఆర్పి, మధుసూదన్ రెడ్డి రైతులు ప్రజలు పాల్గొన్నారు

# విద్యార్థులు డ్రగ్స్‌కి దూరంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)




చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్‌కుమార్, కాలేజ్ ప్రిన్సిపల్ సురేష్ బాబు మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక సమస్యలను వివరించారు, యువత ఆరోగ్యంపై వాటి ప్రభావాన్ని స్పష్టం చేస్తూ డ్రగ్స్‌కి దూరంగా ఉండాలని సూచించారు, నార్కోటిక్స్ ఏఎస్ఐ మల్లయ్య ఈగిల్ టీమ్ గురుశేఖర్ విద్యార్థులతో కలిసి యువతా మేలుకో – మత్తు నుండి తేరుకో డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి భవిష్యత్తును కాపాడుకోండి అనే నినాదాలు చేయించి అవగాహన కల్పించారు, పోలీస్ కళా జాగృతి బృందం ప్రదర్శించిన నాటకం విద్యార్థులను విశేషంగా అలరించింది, చివరగా విద్యార్థుల చేత మత్తుకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ విజయేంద్ర రెడ్డి, బృంద సభ్యులు సుశీల, మేషాక్ బాబు, ఉదయ్ కుమార్, శ్రీరామ్ కుమార్, మధుసూదన్, కరుణాకర్, ఈగిల్ టీమ్ సభ్యులు పెంచల్ రెడ్డి, ఏపీ మోడల్ స్కూల్, గంగాయపల్లి హైస్కూల్ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ అథ్లెటిక్స్‌లో బంగారు పతకం సాధించిన శివమల్లి రెడ్డి



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్:** తెలంగాణ అథ్లెటిక్స్ ఓపెన్ క్యాటగిరిలో ఛాంపియన్ షిప్ లో కడప అమ్మాయి గోల్డ్ మెడల్ సాధించిన పెద్దసోమప్పగారి శివమల్లిరెడ్డి హైదరాబాదులో ఈనెల 23వ తేదీన జరిగిన తెలంగాణ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025లో వైయస్ ఆర్ కడప జిల్లా సింహాద్రిపురం మండలం దిద్దె కుంట గ్రామానికి చెందిన పెద్ద సోమప్ప గారి విజయ భాస్కర్ రెడ్డి, సావిత్రిల కుమార్తె శివమల్లిరెడ్డి ఓపెన్ క్యాటగిరి ఐదు కిలో మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ గెలుచుకుంది తెలంగాణ అథ్లెటిక్స్ ఓపెన్ క్యాటగిరి ఛాంపియన్ షిప్‌లో పెద్ద సోమప్ప గారి శివమల్లి చూపిన అసమాన ప్రతిభ పై పులివెందులోని ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఓపెన్ క్యాటగిరి ఐదు కిలోమీటర్ల పరుగు పందెంలో స్వర్ణ పథకాన్ని సాధించి కడప జిల్లా ప్రతిష్టను తెలుగు రాష్ట్రాల వేదికపై చాటి చెప్పిన పెద్ద సోమప్ప గారి శివమల్లి కి పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు అనంతరం పెద్ద సోమప్ప గారి శివమల్లిరెడ్డి మాట్లాడుతూ స్వర్ణపతకం సాధించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. నా తల్లిదండ్రులు కూడా చాలా సంతోషంగా గర్వంగా ఉన్నారన్నారు. శివమల్లిరెడ్డి పులివెందులలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో బీకాం మూడవ సంవత్సరం చదువుతున్నది. శ్రీ మల్లిరెడ్డి బంగారు పథకం సాధించడం పట్ల చరవాణి ద్వారా అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నారుపల్లె జగన్‌మోహన్ రెడ్డి, మురుకూటి రామభూపాల్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో విజేతగా శ్రీశాంత్ కుమార్



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని పార్నపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న శ్రీశాంత్ కుమార్ విజేతగా నిలిచాడు. కడప జిల్లా జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల నవంబర్ 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు పులివెందుల పట్టణం గవర్నమెంట్ సత్రం ఉన్నత పాఠశాల గ్రౌండ్లో జరిగిన 69వ రాష్ట్రస్థాయి అండర్ 14 సాఫ్ట్బాల్ పోటీలలో కడప బాలురు బాలికలు విజేతలుగా నిలిచారు. అలాగే టోర్నమెంట్‌లో అత్యంత ప్రతిభ కనబరిచిన శ్రీశాంత్ కుమారును 2026 వ సంవత్సరం జనవరి మాసం 17వ తేదీ నుండి 20వ తారీకు వరకు న్యూ ఢిల్లీలో జరగబోవు జాతీయస్థాయి.సాఫ్ట్బాల్ కు అండర్ 14 ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తరఫున శ్రీశాంత్ కుమార్ ఆడనున్నాడని పార్నపల్లి ఉన్నత పాఠశాల పిడి విక్టర్ తెలిపారు.ఈ విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల పదోనోపాధ్యాయులు అర్జున్ రెడ్డి మరియు ఉపాధ్యాయ సిబ్బంది మన లింగాల మండలానికి ఎంతో మంచి పేరు సాధించాడని శ్రీశాంత్ కుమార్‌ను పీడీ విక్టర్‌ను అభినందించారు.

## అఖిల భారత అభ్యుదయ వేదిక కడప జిల్లా ఉపాధ్యక్షులుగా నారుబోయిన ప్రసాద్ ఎన్నిక



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** అఖిల భారత అభ్యుదయ వేదిక (ఎఐపిఎఫ్) కడప జిల్లా ప్రతినిధుల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులుగా నారుబోయిన ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికకావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. దువ్వూరు మండలం చిన్నసింగనపల్లె గ్రామానికి చెందిన వారు. దువ్వూరు మండలం నీలాపురం గ్రామంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఉపాధ్యాయుడుగా గత 15 సంవత్సరాలుగా సేవలందిస్తూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్ టి యు)లో కూడా కీలక పాత్ర పోషించారు. రాజ్యాంగ విలువలైన స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, లౌకిక ప్రజాస్వామ్యం, ఆదర్శాలను ప్రచారం చేయటం. పర్యావరణ పరిరక్షణకు పాటుపడటం వంటి కార్యకలాపాలు నిర్వహించారు. అభ్యుదయ విలువలను ప్రజల్లో విస్తరింపజేయడం, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలకు మరింత వేగం చేకూర్చే విధంగా నూతన బాధ్యతలను ఆయన సమర్థంగా నిర్వహిస్తారని భావించి ఆయనకు బాధ్యతలు అప్పగించారు. అఖిల భారత అభ్యుదయ వేదిక జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్. ప్రసాద్ ఎన్నిక పట్ల మండలంలోని పలువురు హర్షం వ్యక్తం చేసి ప్రసాద్‌ను అభినందించారు.

# అరటి రైతును ఆదుకోండి - నరేన్ రామాంజుల రెడ్డి



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలం గూడాల పల్లెలో అకాల వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లిన అరటి తోటలను కమలాపురం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ నరేన్ రామాంజుల రెడ్డి పరిశీలించారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా విన్న నరేన్ రామాంజుల రెడ్డి, అకాల వర్షాల దెబ్బకు దిగుబడి సమయానికే పంట మగ్గిపోవడం, కొనుగోలు దారులు వెనక్కి తగ్గడం వంటి పరిస్థితులను గమనించారు.

నరేన్ రామంజుల రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అకాల వర్షాలతో అరటి రైతులు తీవ్రమైన నష్టాన్ని చవిచూస్తున్నా కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో అలసత్వం ప్రదర్శిస్తోందన్నారు. "వ్యవసాయం దండగ" అని రైతులు తమ నోటితో పలకాలని చంద్రబాబు కల అని వ్యాఖ్యానించారు. ఆ కలకు సహకరించే విధంగానే ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. వాతావరణం, ప్రకృతి ఆధారితమైన వ్యవసాయం అత్యంత అనిశ్చితి, ఒడిదుడుకులు కలిగిన రంగమని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం రైతులకు అండగా ఉండాల్సిందిపోతోంది, కానీ ప్రయోజనం చేకూర్చడంలో విఫలమైందన్నారు.

### గత వైఎస్సార్‌సీపీ పాలనలో రైతులకు అండ

వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడి సాయం అందించామని తెలిపారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అందించామని పేర్కొన్నారు. రైతులను ఆదుకునేందుకు సబ్సిడీలు, ఈ-క్రాప్ ఇన్సూరెన్స్, సున్నా వడ్డీ రుణాలు అందించామని గుర్తుకు తెచ్చారు. ఇదే గూడాలపల్లెలో గతంలో అకాల గాలివానలతో నష్టపోతే ఒక నెలలోనే ప్రభుత్వం సాయం అందించింది అని చెప్పారు.

### ప్రస్తుత పాలనపై విమర్శలు

కూటమి పాలనలో అకాల వర్షాల నష్టానికి రైతులను ఆదుకునే ప్రయత్నం కనిపించడంలేదని అన్నారు. అధిక తేమతో అరటి చెట్టుపైనే గెలలు మగ్గిపోతున్నా కొనుగోలు దారులు ముందుకురావడం లేదని చెప్పారు. పంట నిల్వ కోసం కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాలు లేకపోవడం ఇంత పెద్ద నష్టం జరిగినా అధికారులు పరిశీలనకు రాకపోవడం, ఇప్పటికీ చాలా మందికి ఈ-క్రాపింగ్ నమోదు కూడా జరగకపోవడం రైతులకు మరింత ఇబ్బందిగా మారిందని తెలిపారు.

### "రైతులకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుంది"

వ్యవసాయం వర్ధిల్లాలన్న, రైతు బ్రతికి బట్టకట్టాలన్నా కూటమి ప్రభుత్వానికి పాడేకట్టాల్సిందే అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం చర్యలు తీసుకునే వరకు ప్రతి రైతుకూ వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.గతంలో చీని, మామిడి, టమోటా, ఉల్లి, మిర్చి రైతులకు అండగా నిలిచినట్టే అరటి రైతులకు కూడా అండగా ఉంటామని స్పష్టం చేశారు. చింతకొమ్మదిన్నె మండలం బుగ్గల పల్లె లోనే సుమారు 350 ఎకరాల్లో అరటి పంటకు భారీ నష్టం వాటిల్లిందని నరేన్ రామాంజుల రెడ్డి వెల్లడించారు. "మీకు ఓట్లు వేసిన కృతజ్ఞతతోనైనా రైతులను ఆదుకునేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలి" అని అధికారులకు మరియు ప్రజాప్రతినిధులకు ఆయన పిలుపునిచ్చారు.

## పెద్ద జొన్నవరం, ఎర్రబల్లి గ్రామాలలో" రైతన్న మీ కోసం" ఏవో అమర్నాథ్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** డిమాండ్ ఆధారిత పంటలు సాగుచేయాలని రైతన్న మీకోసం కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అమర్నాథ రెడ్డి రైతులకు సూచించారు. మండల పరిధిలోని పెద్ద జొన్నవరం, ఎర్రబల్లి గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమం మండల వ్యవసాయ అధికార అమర్నాథ్ రెడ్డి నిర్వహించారు. రైతన్న మీకోసం కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని వ్యవసాయం, అనుబంధ రంగాల్లో రైతులు ఆధునిక పద్ధతులు ప్రభుత్వ పథకాలు అందిపుచ్చుకొని లాభసాటిగా ముందుకెళ్లాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో లాభసాటి పంటలు సాగు చేసి ప్రస్తుత పరిస్థితుల్లో రైతన్నలు అధిక ఆదాయం సాధించాలని మూస పద్ధతిలో వ్యవసాయంలో ఎప్పుడు పండించే పంటలు కాకుండా అధిక ఆదాయం వచ్చే పంటలు ముఖ్యంగా ఉద్యానవన పంటలు, మార్కెట్ ఆధారిత పంటలు, తెలుసుకొని సాగు చేసుకోవాలని, అలాగే పెట్టుబడి ఖర్చు పంటలకు తగ్గించి ఆధునిక పద్ధతులను అవలంబిస్తే ఆదాయం రెట్టింపు అవుతుందని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మనోజ్ ఫరీదా రైతులు పాల్గొన్నారు.

## గండికి అయ్యప్ప స్వాముల పాదయాత్ర



**ముద్దనూరు, మేజర్‌న్యూస్:** మహా పుణ్యక్షేత్రమైన గండి క్షేత్రంలో వెలసిన శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామిని దర్శించుకునేందుకు ఇక్కడ అయ్యప్ప స్వాములు మంగళవారం పాదయాత్రను ప్రారంభించారు. నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు గుర్రప్ప ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర కార్యక్రమం ప్రారంభం కావడం జరిగింది. ముద్దనూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి మఠం నుండి కాలినడకన వీరందరూ శ్రీ వీరాంజనేయ స్వామి దర్శనానికై గండికి వెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో గురు స్వామి శ్రీనివాసులు, చింతాటి సుధీర్, పవన్ కుమార్ రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## సర్కిల్ ఇన్స్పెక్టరును కలిసిన కలసపాడు టిడిపి నాయకులు



**కలసపాడు మేజర్‌న్యూస్:** మండలంలోని తెలుగుదేశం మండల నాయకులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి ఉపాధ్యక్షుడు పట్టాభిరెడ్డి రాచెరువు ఆయకట్టు చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి కలసపాడు యువ నాయకుడు ఋషికే శ్రావణకుమార్ రెడ్డి బిజీ వేముల రోసి రెడ్డి తెదేపా కోశాధికారి కలసపాడు సలీం పుల్లారెడ్డి పల్లె తెదేపా నాయకుడు పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి గాజులపల్లె వెంకటరెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్ రావును మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అనంతరం శాలువాతో పూలమాలతో సన్మానించడం జరిగింది.

## మహిళల భద్రత మన కర్తవ్యం

### వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళ సాధికారత సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ సులోచన ఆధ్వర్యంలో,వైస్ ప్రిన్సిపాల్ యస్ ప్రకాష్ రావు అధ్యక్షతన డిగ్రీ కళాశాలలో 'మహిళల భద్రత మన కర్తవ్యం" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా వివిధ సచివాలయాల నుండి ముగ్గురు మహిళా కానిస్టేబుల్స్ పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళ వైద్యశాలకు తరలింపు



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని కొక్కరాయపల్లి రోడ్డుపై మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న ఒక మహిళను చెన్నూరు పోలీసులు చికిత్స నిమిత్తం కడప మానసిక వైద్యశాలకు తరలించారు. సుమారు 30 నుంచి 35 సంవత్సరాల మధ్యగా వయసు ఉన్న ఆ మహిళను స్థానికులు గమనించి మాట్లాడేందుకు ప్రయత్నించినప్పటికీ ఆమె ఎటువంటి స్పష్టమైన సమాధానాలు ఇవ్వకపోవడంతో పాటు మాట్లాడుతూ ఉన్న భాష కూడా అర్థంకాని విధంగా ఉండటంతో విషయం పోలీసులకు తెలియజేశారు. సమాచారం అందుకున్న చెన్నూరు సీఐ ఎం.కృష్ణారెడ్డి, కానిస్టేబుల్ పుష్పరాజు మహిళా వద్దకు చేరుకుని మనోబంధ్ ఫౌండేషన్ సహాయంతో ఆ మహిళను కడప మానసిక వైద్యశాలకు తరలించి చికిత్స కోసం చేర్పించారు. సమయస్ఫూర్తిగా స్పందించి మానవతా దృక్పథంతో మహిళను రక్షించిన పోలీసుల పనితీరును పలువురు ప్రశంసించారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

### పి ఎస్ యు రాష్ట్ర కమిటీ డిమాండ్




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కడపనగరంలోని ఆర్ ఎస్ పి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర కార్యదర్శి సుబ్బరాయుడు మాట్లాడుతూ 2025-26విద్యాసంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు కావాస్తున్న ఇంతవరకు డిగ్రీ అడ్మిషన్స్ ప్రక్రియ పూర్తికాలేదు. బి ఎస్ సి, జి ఎన్ ఎం నర్సింగ్ విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరగలేదన్నారు. దీని కారణంగా విద్యార్థుల సమయం వృధా అవుతుందని పేర్కొన్నారు. ఉన్నతవిద్యను చదవాలనుకొనే ప్రతిఒక్కరికి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే వారికి షెడ్యూల్ ఇచ్చి వారిని ఆయా కాలేజీలలో చేరేవిధంగా చూడాలని అన్నారు.అలాగే పెండింగ్ లోఉన్న 6000కోట్ల ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. ఫీజులు విడుదల చేయడంలో విద్యాశాఖ మంత్రి ప్రయివేట్ కాలేజిల యాజమాన్యం పై ద్వంద వైఖరిని ప్రధర్శించి ఫీజు రియంబర్స్మెంట్ ఆపడం సరికాదన్నారు. అలాగే ప్రభుత్వ రంగ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు మేస్చార్జీలు పెంచి విడుదల చేయాలని కోరారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ చేయాలన్నారు. పెదవిద్యార్థులను వైద్య విద్యను దూరం చేసే మెడికల్ కాలేజిల ప్రయివేటికరణ ఆపాలని ఆవేదన వ్యక్తం చేసారు.రాష్ట్రంలోని విద్యా వైద్య రంఘాల అధికారులతో సమీక్షా నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యారంగా సమస్యలు పట్ల నిర్లక్ష్యం చేస్తే పి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యం లో వ్యాప్తంగా ఆందోళన చేస్తామని తెలిపారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గోపి, కేశవ, హరి, రత్నపాల్, నరసింహ పాల్గొన్నారు.

## స్టేట్ కౌన్సిలర్ వెంకటేశ్వర బాబుకు ఘన సన్మానం




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కృష్ణంపల్లె ఎయిడెడ్ పాఠశాలలో కరస్పాండెంట్ నరసింహరాజు ఆధ్వర్యంలో ఎస్టీయు జిల్లా అధ్యక్షులు నర్రెడ్డి సంగమేశ్వరరెడ్డి, స్టేట్ కౌన్సిలర్ వెంకటేశ్వరబాబును మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకొండయ్య, ఆర్థిక కార్యదర్శి సుబ్రహ్మణ్యం, స్టేట్ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య మరియు దువ్వూరు మండల విద్యాశాఖ అధికారి భాస్కర్, జడ్.పి.టి.సి. కృష్ణయ్య యాదవ్, కృష్ణంపల్లి మాజీ సర్పంచ్ రమణయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు సి. వీరారెడ్డి,మండల ఎస్టీయు కార్యకర్తలు నరసింహారెడ్డి, నాగేంద్ర, రామయ్య, రమణమూర్తి రాజు, నాగరాజు, రమేష్, ఈశ్వరయ్య, రవి కుమార్ రెడ్డి, మురళీ, పట్నాయక్, భాష, భాస్కర్, రాంమోహన్, సురేష్, రమణయ్య, రాజు పాల్గొన్నారు.

## అనధికారిక భవనాల క్రమబద్ధీకరణకు బిపియస్ స్కీం సద్వినియోగం చేసుకోవాలి

### మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** అనధికారికంగా నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణ కోసం బిపియస్ స్కీం సద్వినియోగం చేసుకోవాలిఅనిమునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు.బద్వేలు పురపాలక సంఘం, పట్టన ప్రణాళికా విభాగం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు జి.ఒ.యం.యస్ నెం.225, తేది.12.11.2025న బిల్డింగ్ ఫీనలైజేషన్ స్కీము పథకమును ప్రవేశపెట్టియున్నారు. ఈ పథకము మేరకు బద్వేలు పురపాలక సంఘ పరిధిలోని అనధికారికంగా నిర్మించిన భవనాలు, ప్లాన్కు విరుద్ధంగా నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణ కోసం బిపియస్ స్కీం ద్వారా అవకాశం కల్పించడం జరిగనదని, ప్రతి ఒక్కరు ఈ పథకమును సద్వినియోగం చేసుకోవాలని పురపాలక సంఘం కమీషనరు గారు మరియు పట్టణ ప్రణాళికా సిబ్బంది వారు ప్రజలకు తెలిపియున్నారు. ఈ పథకం ద్వారా 01.01.1985 నుంచి 31.08.2025 వరకు అనధికారికంగా నిర్మించిన భవనాలు, ప్లాన్కు విరుద్ధంగా నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణ చేసుకొనవచ్చునని తెలుపుతూ, ఇందుకోసం లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ ద్వారా ఈ పథకమునకు సంబంధించిన పత్రాలు రిజిస్టర్ దస్తావేజులు, సబ్ రిజిస్టర్ జారీ చేసిన ఇ.సి, మార్కెట్ వాల్యు కాపీ, బిల్డింగ్ ప్లాన్, బిల్డింగ్ ఫోటో ఇతరత్రా పత్రాలతో పాటు ప్రాథమిక ఫీజు రూ.10,000/-లు చెల్లించవలెనని, తేది. 12.11.2025 నుంచి 120 రోజుల వరకు ఆన్లైన్ చేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది. బిల్డింగ్ ఫీనలైజేషన్ స్కీము పథకము ద్వారా చేసుకొన్న భవనాలకు ప్రాపర్టీ టాక్సు నందు అనధికార పెనాల్టీని తగ్గించబడుతుంది, ప్లాన్ అప్రూవల్ సమయంలో మార్టిగేజ్ చేసిన స్థలం రిలీజ్ చేయబడుతుంది, కూల్చివేత మరియు కేసుల నుంచి రక్షణ పొందవచ్చు. ఈ స్కీన్ ద్వారా అప్లై చేసుకొన్న బిల్డింగ్లు 1997 సం॥ కంటే ముందు నిర్మించిన భవనములు అయితే ఫీనలైజేషన్ చార్జ్నందు 25% మరియు నోటి ఫైడ్ స్లమ్ల యందు ఉన్న నివాస భవనాలు అయితే 50% రాయితీ పొందవచ్చునని తెలియజేస్తూ ఈ సదవకాశమును వినియోగించవవలసినదిగా ఆయన తెలిపారు.

## ఫైలేరియా నిర్మూలనకు భాగస్వాములు కండి

**బికోడూర్ మేజర్‌న్యూస్ :** ఫైలేరియా వ్యాధిని నిర్మూలించేదానికి భాగస్వాములు కావాలనిమలేరియా సబ్ యూనిట్ అధికారి టినరసింహారెడ్డితెలిపారు. మంగళవారం ప్రజలలో అవగాహన కల్పించి ఫైలేరియా వ్యాధిని పూర్తిగా లేకుండా చేయాలని మలేరియా బద్వేల్ మండలం పుటాయిపల్లి గ్రామంలో ఫైలేరియా వ్యాధి పై వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే జరిగింది. ఫైలేరియా వ్యాధిగ్రస్తులతో పరామర్శించి వైద్య పరంగా తగు చర్యలు తీసుకోవాలని



సూచనలు చేయడం జరిగింది. సబ్ యూనిట్ అధికారి మాట్లాడుతూ, వ్యాధి ప్రారంభ దశలో గుర్తిస్తే వెంటనే నయం చేయవచ్చు అన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య మాట్లాడుతూ, పరిసరాలను శుభ్రంగా ప్రతి శు క్రవారం ఫ్రైడే ఫ్రైడే పాటించాలన్నారు. నీరు నిల్వ ఉన్న చోట్ల ,తడి ప్రదేశాలలో, బ్లీచింగ్, అప్టేట్, ఆయిల్ బాల్స్ వేయిస్తున్నామన్నారు. ఆర్ఎంపీల వద్ద వైద్యం ప్రమాదకరమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు సమృద్ధిగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని వసతులు ఉన్నాయని, ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు కావాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్ధన్ రావు, సూపర్వైజర్ వెంకటమ్మ, సిహెచ్ఓ సుస్మిత ,ల్యాబ్ టెక్నీషియన్ వి మహేంద్ర ఏఎన్ఎం సుబ్బలక్ష్మి, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, రక్త పరీక్షలను చేయించుకున్నారు.

## కుష్ఠ వ్యాధి నివారణపై అవగాహన : డిఎల్ఏటిఓ పి. రవిబాబు

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** జాతీయ కుష్ఠ నిర్మూలన కార్యక్రమం భాగంగా మంగళవారం చెన్నూరు మండలంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిఎల్ఏటిఓ పి. రవిబాబు పాల్గొని కుష్ఠ వ్యాధి లక్షణాలు,వ్యాప్తి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్ఠ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తి స్థాయిలో నయం చేయవచ్చని, ప్రజలు లక్షణాలను గమనించడం అత్యంత అవసరమని సూచించారు. కుష్ఠ వ్యాధి ప్రధాన లక్షణాలైన శరీరంపై తెల్లటి, గోధుమ లేదా ఎర్రటి మచ్చలు రావడం ఆ మచ్చలు తాకినప్పుడు నొప్పి,చలి,వేడి వంటి భావనలు లేకపోవడం చేతులు,కాళ్లలో నిస్పృహ నరాలు వాపు,నొప్పి వస్తువులు పట్టుకోవడంలో ఇబ్బంది కండరాలు బలహీనపడటం కనురెప్పలు పూర్తిగా మూయలేకపోవడం కళ్లలో ఎండదనం,చూపు తగ్గడం చేతులు,కాళ్లలో తరచూ గాయాలు కావడం (నొప్పి తెలియకపోవడం వల్ల) ఈ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.తక్షణ చికిత్స పొందితే వ్యాధి త్వరగా తగ్గిపోతుందని కూడా సూచించారు.ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ విక్టర్ మనోహర్, డిపిఎమ్ఓ సురేష్ కుమార్, పిహెచ్సి వైద్యులు వినయ్ కుమార్ రెడ్డి,రాజశేఖర్,హెల్త్ సూపర్వైజర్ సుబ్బరామయ్యతో పాటు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




## క్షేత్ర స్థాయిలో రైతులకు మెరుగైన సేవలందించాలి : డా. టి. గోపికృష్ణ

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** కృషి విజ్ఞాన కేంద్రం (కే.వి.కే), ఊటుకూరు ను ఆచార్య యన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ విభాగాధిపతి (యూనివర్సిటీ హెడ్) డా. టి. గోపికృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కే.వి.కే సాంకేతిక కార్యక్రమాల పురోగతిపై సమీక్ష నిర్వహించి శాస్త్రవేత్తలతో సమగ్రమైన చర్చ చేశారు. విభాగాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు మార్గదర్శకాలను సూచించారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు విస్తరణ కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మారుతున్న రైతు అవసరాలకు అనుగుణంగా కేవలం పంటలకే కాకుండా ఉద్యాన, పాడి, కోళ్ళు, గొర్రెలు, మేకల పెంపకం వంటి అనుబంధ రంగాలపై అధిక దృష్టి పెట్టి ఉత్పత్తిని పెంపొందించాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. తదుపరి కార్యక్రమంలో ఆయన వ్యవసాయ కళాశాల, ఉదయగిరి అసోసియేట్ డీన్ డా. జి. కృష్ణరెడ్డితో కలిసి ఇప్పపెంట, జమాల్‌పల్లె గ్రామాలలో క్షేత్రస్థాయి అనుభవం సేకరిస్తున్న విద్యార్థులతో మాట్లాడారు. రెండునెలలుగా రైతుల మధ్య పనిచేసి వారు తెలుసుకున్న పంటల పరిస్థితులు, సమస్యలపై ఆరాతీశారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి అనుగుణమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించే నైపుణ్యం పొందాలని విద్యార్థులకు సూచించారు. పంట సరళిలో మార్పులు చేసి రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరచాలని ఆయన పేర్కొన్నారు. తదనంతరం కే.వి.కే నమూనా క్షేత్రాలను పరిశీలించిన డా. గోపికృష్ణ, వర్మికంపోస్ట్ యూనిట్, పుట్టగొడుగుల పెంపక కేంద్రం, కోళ్ళు,గొర్రెలు,మేకల పెంపక కేంద్రాలు, ఉద్యాన పంటల ప్రదర్శన కేంద్రం, చిరుధాన్యాల విలువ జోడింపు కేంద్రం, వ్యవసాయ యంత్ర పరికరాల విభాగాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. రైతులకు సేవలను మరింత విస్తృతం చేయాలని కే.వి.కే సిబ్బందికి ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డా. కె. అంకయ్య కుమార్, ఏరువాక కేంద్రం సమన్వయకర్త డా. యన్. కృష్ణప్రియ, కే.వి.కే శాస్త్రవేత్తలు డా. యస్. ప్రశాంతి, డా. వి. శిల్పకళ, డా. టి. మహేష్ బాబు, డా. యస్. మానస, డా. ఐ. సురేష్ కుమార్ రెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# చిన్న సింగనపల్లెలో వైద్య, ఆరోగ్యం పై అవగాహన శిబిరం

### గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఎస్బిఐ, నేచర్ స్వచ్ఛంద సంస్థ



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** నేచర్ ఎస్బిఐ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో వైద్య సేవలు అందించడం జరుగుతుంది. కార్యక్రమం లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని చిన్న సింగనపల్లె గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. చిన్న సింగన పల్లె గ్రామంలోని ప్రజలకు వివిధ రకాల జబ్బులకు చికిత్సలు అందించారు. ఎస్బిఐ ఫౌండేషన్ వైద్యులు డా.కె ఆర్ ప్రభంజన్ మాట్లాడారు. నేచర్ ఎస్బిఐ ఫౌండేషన్ ద్వారా 20 గ్రామాలలో ప్రజలకు వైద్యం అందిస్తుందని తెలిపారు. సీజనల్ డిసిజెస్ కోసం, అందరూ ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజల ఆరోగ్య సంరక్షణ, బాల్యవివాహాల నివారణ, బాల కార్మికత్వం ప్రమాదాలు, బాలల ప్రాథమిక హక్కులు గురించి వివరించారు. అలాగే ప్రతి ఒక్కరూ అన్నం తినేముందు, తిన్న తర్వాత చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని, అలాగే ఉదయం నిద్ర లేవగానే పండ్లను పరిశుభ్రంగా బ్రెష్ తో చేయాలని, మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, మీ ఇంటి చుట్టుపక్కల, మీ గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చిన్న సింగనపల్లి గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఫౌండేషన్ వారు కె.బంగారుబాబు, డాక్టర్. కె. ఆర్ ప్రభంజన్ ,ఫార్మసిస్ట్ ఎస్. మహేశ్వరి ,ల్యాబ్ టెక్నీషియన్, ఎస్. గౌస్ మొహిద్దిన్ ,స్టాఫ్ నర్స్ దీప్తి, వెహికల్ ఆపరేటర్ మహబూబ్‌బాషా, ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు వర్షానంతరం నీరు తొలగింపుపై సూచనలు



**వల్లూరు మేజర్‌న్యూస్ :** ఇటీవలి రెండు మూడు రోజులుగా కురిసిన వర్షాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ నిపుణులు సూచించారు, ఈ సందర్భంగా వల్లూరు మండలం దిగువపల్లి గ్రామంలో మంగళవారం ఆర్ఎస్ శాస్త్రవేత్తలు డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ వి. మాధురి, డాక్టర్ యాస్మిన్, కెవికె శాస్త్రవేత్త శిల్పకల, మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ సహాయకురాలు సింధుజ కలిసి శనగ పంట పొలాలను పరిశీలించారు, పరిశీలన అనంతరం వారు మాట్లాడుతూ పొలాల్లో ఎక్కడైనా వర్షపు నీరు నిల్వ ఉంటే వేరు కుళ్ళు తెగులు త్వరగా వ్యాపించే ప్రమాదం ఉన్నందున, వెంటనే నీటిని బయటకు పంపి హెక్సాకోనజోల్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సలహా ఇచ్చారు, అలాగే మినుము పంటలో ఆకులు పసుపురంగులోకి మారినట్లయితే, పోషక లోపం నివారణకు భారజిడే 500 మి.లీ. 13.0.45 నీటి ద్రావణ ఎరువు 1 కిలోను ఎకరానికి పిచికారీ చేయాలని సూచించారు, రైతులు ఈ సూచనలు పాటిస్తే పంటల్లో వ్యాధి ప్రభావం తగ్గించి దిగుబడులు కాపాడుకోవచ్చని నిపుణులు తెలిపారు.

## రైతుల సమస్యలు తెలుసుకునేందుకే రైతన్న మీకోసం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమానికి గ్రామీణ ప్రాంతాల్లో విశేష స్పందన లభిస్తుంది మంగళవారం పులివెందుల నియోజకవర్గం లోని లింగాల మండలం గుణకణపల్లె గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటా కెళ్ళి ప్రభుత్వం సహాయం రైతులకు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు లాభసాటి వ్యవసాయం పద్ధతుల గురించి అధికారులు కుటుంబాలు రైతులకు అవగాహన కల్పించారు రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు సమస్యలు తెలుసుకుని పరీక్షించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు అలాగే బనానా ప్రాసెసింగ్ యూనిట్ ను మార్కెటింగ్ జెడి తో మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ అధికారులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి : 25,000 శక్తి యాప్ రిజిస్ట్రేషన్లు

### మహిళా భద్రత పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లాలో మహిళల భద్రత, రక్షణే ధ్యేయంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తోందని జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మహిళలు, ప్రజల కు అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్లతో కూడిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 'శక్తి' బృందాలు, ఉమెన్ హెల్ప్ డెస్క్‌లు, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా 2025 సంవత్సరంలో అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. శక్తి బృందాల ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మహిళలు విద్యార్థినులకు చట్టాలు మరియు ఆత్మరక్షణపై అవగాహన కల్పించడానికి 'శక్తి' బృందాలు మార్చి 22, 2025 నుండి నవంబర్ 24, 2025 వరకు విస్తృతంగా పనిచేశారని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,110 అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి, వీటిలో 96,852 మంది పాల్గొన్నారు. విద్యార్థినులలో మనోధైర్యాన్ని నింపడానికి 157 సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమాలను నిర్వహించాము, దీని ద్వారా 13,306 మంది విద్యార్థినులు లబ్ది పొందారు. కుటుంబ సమస్యలను సామరస్యంగా పరిష్కరించడానికి కడప మహిళా పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాము. 2025 జనవరి నెల నుండి నవంబర్ 25 వరకు 686 జనరల్ ఫిర్యాదులు వచ్చాయని వాటిలో కౌన్సెలింగ్ ద్వారా 518 కేసులను రాజీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 935 కౌన్సెలింగ్ సెషన్లు



నిర్వహించబడ్డాయి. ఏప్రిల్ నుండి అక్టోబర్ 2025 మధ్యకాలంలో, జిల్లాలోని ఉమెన్ హెల్ప్ డెస్క్‌లకు 2,083 ఫిర్యాదులు వచ్చాయన్నారు. మేజర్ల నుండి ప్రేమ మరియు వివాహ సమస్యలకు సంబంధించి 124 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. ప్రతి మహిళ తమ ఫోన్‌లో 'శక్తి' యాప్‌ను కలిగి ఉండటం అత్యవసరం. ఇప్పటివరకు జిల్లాలో 25,494 మంది యాప్‌లో రిజిస్టర్ అయ్యారు. 2025లో కంట్రోల్ రూమ్ ద్వారా 6,623 అలర్ట్స్/కాల్స్ (టెస్ట్ కాల్స్‌తో కలిపి) పర్యవేక్షించబడ్డాయి మరియు 166 అత్యవసర కాల్స్‌కు తక్షణ సహాయం అందించాము. సోషల్ మీడియాలో అపరిచితులతో వ్యక్తిగత ఫోటోలు లేదా సమాచారాన్ని పంచుకోవద్దు. ఎవరైనా బ్లాక్‌మెయిల్ చేస్తే భయపడకుండా అత్యవసర నెంబర్లు 100 లేదా 112 ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# రాజ్యాంగ దినోత్సవం అంటే ఏంటీ? ఎందుకు జరుపుకొంటారు?

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** 1949 నవంబర్ 26న రాజ్యాంగానికి ఆమోదముద్ర పడినా... రాజ్యాంగ దినోత్సవం నిర్వహించలేదు. ఆ ఆనవాయితీ 2015లో మొదలైంది. ప్రతీ ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవాలని భారత ప్రభుత్వం 2015 నవంబర్ 19న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 26 నవంబర్ న రాజ్యాంగ దినోత్సవం. 2015 నుంచి ఏటేటా ఈ రోజున రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. అసలు నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం ఎందుకు జరుపుకొంటారన్న అనుమానాలు, సందేహాలు చాలామందిలో ఉన్నాయి. ఎందుకో తెలుసుకోవాలంటే ఓసారి చరిత్రలోకి వెళ్లాలి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది 1947 ఆగస్ట్ 15న. మన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించేందుకు పలువురు విద్యావేత్తలు, న్యాయనిపుణులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను ఏర్పాటు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడమంటే అంత సులువు కాదు. అందుకే రెండేళ్లకు పైనే సమయం పట్టింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని డ్రాఫ్ట్ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగం రూపొందింది. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది 1950 జనవరి 26న అని అందరికీ తెలుసు. అందుకే ఆ రోజున గణతంత్ర దినోత్సవం జరుపుకొంటారు. అయితే ఆ రాజ్యాంగానికి ఆమోదముద్ర పడింది మాత్రం గణతంత్ర దినోత్సవానికి సరిగ్గా రెండు నెలల ముందు. అంటే 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని సభలో ప్రవేశపెట్టే ముందు అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ మహాత్మాగాంధీకి నివాళులు అర్పించి ప్రసంగించారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన తర్వాత జాతీయ గీతం 'జనగణమన'ను స్వాతంత్ర్య సమరయోధురాలు పూర్ణిమా బెనర్జీ ఆలపించారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగానికి ఆమోదముద్ర పడినా... రాజ్యాంగ దినోత్సవం నిర్వహించలేదు. ఆ ఆనవాయితీ 2015లో మొదలైంది. ప్రతీ ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవాలని భారత ప్రభుత్వం 2015 నవంబర్ 19న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజ్యాంగం గొప్పదనాన్ని తెలిపే ప్రసంగాలు, ఉపన్యాసాలు, వ్యాసరచన లాంటి కార్యక్రమాలను ప్రభుత్వాఫీసుల్లో నిర్వహించాలని సూచించింది. అలా 2015 నుంచి ప్రతీ ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకొంటున్నాం. రాజ్యాంగ దినోత్సవాన్ని సంవిధాన్ దివస్ అని కూడా పిలుస్తారు.




## రైతుల సంక్షేమమే సీఎం చంద్రబాబు ధ్యేయం : బిటెక్ రవి



సింహాద్రిపురం మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న 'రైతన్న మీకోసం' ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా, నేడు సింహాద్రిపురం మండలంలోని హిమకుంట్ల గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రైతులను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలు, అవసరాలు, సూచనలు తెలుసుకొని, ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేపట్టిన చర్యలను వివరించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి , కడపజిల్లా టీడీపీ అధ్యక్షుడు రెడ్డెప్ప గారి శ్రీనివాసులు రెడ్డి ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, తుంగభద్ర ప్రోజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి ,సింహాద్రిపురం మాజీ జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామసురా రెడ్డి సింహాద్రిపురం సింగిల్ విండో సోసిటీ చైర్మన్ పీజీ గోపాల్ రెడ్డి, పుప్పాల శ్రీధర్ రెడ్డి రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## చిన్న యరసాలలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం

పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండల పరిధిలోని చిన్న యరసాలలో అన్నదాత సుఖీభవ, రైతన్న మీకోసం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ గ్రామపంచాయతీ సచివాలయ పరిధిలోని చిన్న యరసాల, పెద్ద యరసాల గ్రామాలలో టిడిపి నాయకులు కల్లూరు వెంకట కృష్ణారెడ్డి ( సింగల్ విండో అధ్యక్షులు ) అధ్యక్షతన అన్నదాత సుఖీభవ, రైతన్న మీకోసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న యరసాల సచివాలయ సిబ్బంది మరియు టిడిపి నాయకులు పెద్దిరెడ్డి వెంకట రెడ్డి, కల్లూరి రమణారెడ్డి, సురేంద్ర, మురళి, హనుమంత్, రవి శేఖర్, అమర్నాథ్ రెడ్డి స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
బుధవారం
26 నవంబర్ 2025

# సింహాద్రిపురం సింగిల్ విండో సొసైటీ అధ్యక్షుడిగా పీజీ రాజగోపాల్ రెడ్డి



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం సింగిల్ విండో సొసైటీ అధ్యక్షుడిగా నన్ను ఎన్నుకున్న సందర్భంగా, నాకు సంపూర్ణ మద్దతు మార్గదర్శకత్వం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మరియు టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. సింహాద్రిపురం మండల ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని గుర్తించి, ఈ బాధ్యతకు నన్ను నిలబెట్టి, ప్రోత్సహించిన పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జ్ బిటెక్‌రవికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈ బాధ్యతను స్వీకరించిన తరువాత, సొసైటీ అభివృద్ధి, రైతుల సంక్షేమం, సభ్యుల ప్రయోజనాల కోసం పారదర్శక వ్యవస్థను అమలు చేస్తూ నిరంతరం కృషి చేస్తాను.

# విద్యార్థులు ఎస్ఎంఎంఎస్ మాడల్ పేపర్లను ఎక్కువగా ప్రాక్టీస్ చేయాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** విద్యార్థులు ఎస్ఎంఎంఎస్ మాడల్ పేపర్లను ఎక్కువగా ప్రాక్టీస్ చేయాలని ఆడిటర్ భాస్కర్, సిఏ సురేష్ కుమార్ రెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లోని జన విజ్ఞాన వేదిక కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 8వ తరగతి విద్యార్థులు ఎన్.ఎమ్.ఎమ్.ఎస్ స్కాలర్ షిప్ పరీక్ష రాసేవారి కోసం జనవిజ్ఞానవేదిక రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ రావు పంపిన ఎస్ఎంఎంఎస్ మెటీరియల్స్ ని విద్యార్థులకు జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్, ఆడిటర్ భాస్కర్, సిఏ సురేష్ కుమార్ రెడ్డి, లెక్చరర్ లక్ష్మినారాయణ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులు సురేష్ కుమార్ రెడ్డి, భాస్కర్ లు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలని, మాడల్ పేపర్లను ఎక్కువగా ప్రాక్టీస్ చేయాలని, ఇందులో ఉత్తీర్ణులైతే నాలుగు సంవత్సరాలు సంవత్సరానికి 12వేలు వస్తాయని అన్నారు. లెక్చరర్ లక్ష్మీనారాయణరెడ్డి మాట్లాడుతూ జెవివి ఉచితంగా ఇచ్చే కోచింగ్ ను వినియోగించుకోవాలని, ఉన్నత లక్ష్యాలను జీవితంలో ఏర్పరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెవివి పట్టణ ప్రధాన కార్యదర్శి నంగా రాజేష్, కోఆర్డినేటర్స్ బాల నరసింహులు, సుచరిత, శ్రావ్య, లావణ్య, ఫోటోగ్రాఫర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోహి జన్మదినం సందర్భంగా నిత్యవసరాల సరుకులు పంపిణీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ఆరోహి జన్మదిన సందర్భంగా మంగళవారం 30 మంది దివ్యాంగులకు వృద్ధులకు కుటుంబాలకు నిత్యావసరాల సరుకులు స్థానిక మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్లో పంపిణీ చేశారు. ఆరోహి జన్మదిన సందర్భంగా వారి అమ్మ లక్ష్మీ పావని, కుటుంబ సభ్యులు సహకారంతో దివ్యాంగులకు వృద్ధులకు నిత్య వసరాల సరుకులు అందించారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిసా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడుషాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ ఆరోహి పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగులకు వృద్ధులకు మధ్యలో జరుపుకోవడం చాలా ఆనందగరం ఉందని జి లక్ష్మీ పావని మంచి మనసుతో ఆలోచించి నిత్యావసరా సరుకులను దివ్యాంగులకు అందించడం జరిగిందని, ఇటువంటి కార్యక్రమం ప్రతి ఒక్కరూ చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రుడు వెంకటసుబ్బయ్య హనుమంత ఆసిఫ్ సావిత్రి కృష్ణవేణి అంజలి నారాయణ హనుమంతు అల్తాఫ్ దివ్యాంగులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కరించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం నేరమా

## కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో మున్సిపల్ కమిషనర్ వైఫల్యం

**బి కోడూర్ మేజర్‌న్యూస్ :** కార్మికుల సమస్యల పరిష్కరించా లంటూ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం నేరమా అదేవిధంగా కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో మున్సిపల్ కమిషనర్ వైఫల్యం చెందారని సిఐటియుగౌరవ అధ్యక్షులు కె.శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం నాడు స్థానిక సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ పట్టణ కార్యాలయం నందు బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ పట్టణంలో బాధ్యతలు చేపట్టి 2 సంవత్సరాలు కావస్తున్న మున్సిపాలిటీ సుందరీకరణకు అహర్నిశలు కృషి చేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తూ వైఫల్యం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 డిసెంబర్ 26వ తేదీ నుండి 2024 జనవరి 11వ తేది వరకు 17 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన నిరవధిక సమ్మె కాలపు జీతం చెల్లించాలని, బకాయి ఉన్న ఒక నెల వృత్తి ఆరోగ్యభత్యం (హెల్త్ అలవెన్స్) ఇవ్వాలని, రక్షణ పరికరాలు అయిన కొబ్బరి నూనె, సబ్బులు, చెప్పులు ఇవ్వాలని, చెత్త తరలించు వాహనాల మరమ్మత్తులు చేయించి, ఇన్సూరెన్స్ లు చేయించాలని, చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించి వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, పారిశుధ్యేతర పనులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య విభాగ కార్మికులను పారిశుద్ధ్య పనులకే కేటాయించి పనిచేస్తున్న కార్మికులకు పని భారం తగ్గించాలని కార్మికులు నిన్నటి దినం జిల్లా కలెక్టర్ గారికి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయడం నేరమా అని ప్రశ్నించారు. కలెక్టర్ కు ఫిర్యాదు చేశారని కోపంతో కక్షపూరితంగా ఉన్నఫలంగా ఫిర్యాదు చేసిన కార్మికులను డ్యూటీలను మార్చాలని వార్డు పారిశుద్ధ్య కార్యదర్శులకు హుకుం జారీ చేయడం సరైనది కాదని,నిత్యం మురికి మలినాలలో పనిచేస్తూ అనారోగ్యాలకు గురవుతూ ప్రజలకు సేవ చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కో కన్వీనర్ పి.సి కొండయ్య, కమిటీ సభ్యులు పి.చాంద్ బాషా, యూనియన్ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు డి.హరి, ప్రధాన కార్యదర్శి కె.నాగేంద్రబాబు, కార్యదర్శులు జి. శ్రీనివాసులు,పి.శ్యామ్ ప్రవీణ్, కోశాధికారి కె.శివకుమార్ లు పాల్గొన్నారు.



# రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఏడిఏ ప్రభాకర్ రెడ్డి



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ఇప్పట్ల గ్రామ సచివాలయ పరిధిలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల వ్యవసాయ శాఖ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రైతాంగాని లాభాల బాట నడిపించి దిశగా వ్యవసాయం ఉద్యాన పశుసంవర్ధక మత్స్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర జివిఎస్డిపిలో 35 శాతం వరకు వాటా అందిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించే దిశగా స్వర్ణాంధ్ర 2047 కి అనుగుణంగా మన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించి 2047 నాటికి 308కోట్లు ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రజల తలసరి ఆదాయం 55 లక్షలు గా చేయాలని ప్రభుత్వా లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా మన రాష్ట్రం వ్యవసాయం అనుబంధ రంగాల్లో సగటున సంవత్సరానికి 10 శాతం వృద్ధిరేటు సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది . అదేవిధంగా సమాజంలో నేడు మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది పంటల మార్పిడి పాటించాలి రాగులు జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి వాటికి మళ్లీ డిమాండ్ వచ్చింది. చిరుధాన్యాల సాగు మరింత పెరగాలి ప్రకృతిలో వచ్చే వాతావరణ పట్టుకునే పరిష్కార మార్గంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వ్యవసాయ శాఖ ఏడి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా రైతాంగానికి ఉన్న సమస్యలను తెలుసుకొని అందుకు అనుగుణంగా పూర్తిస్థాయి కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని రానున్న కాలంలో రైతాంగానికి పెద్ద ఎత్తున మేలు చేకూర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని పథకాలను రైతాంగానికి ముఖ్యంగా నీటి భద్రత ,డిమాండ్ ఆధారిత పంటలు ,అగ్రిటెక్ మరియు ప్రభుత్వం నుంచి సరైన మద్దతు ధర మరియు పోటు ప్రాసెసింగ్ కు అధిక ప్రాధాన్యత ఇచ్చే వివిధ రకాల పంచ సూత్రాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరిచే దిశగా వ్యవసాయ విప్లవాత్మక మార్పులకు చర్యలు చేపట్టనుంది. అని స్థానిక మండల వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఇప్పట్లో రైతు సేవ కేంద్రంలో వేరుశనగ పంట పండించే రైతులకు ఉచితంగా మినికిట్స్ ను ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ ఎన్జీవో అంకిరెడ్డి ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి మరియు రైతు సేవ కేంద్రాల సిబ్బంది ప్రసన్న రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో క్రమశిక్షణ అతి ముఖ్యం : సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్ రావు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ అతి ముఖ్యమైనది అని పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ జిల్లా పరిషత్ ఉర్దూ పాఠశాల విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులతో ఇంటరాక్షన్ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన బాల్యవివాహాలు, ఈవ్‌టీజింగ్ , విద్యార్థులు తల్లిదండ్రులు గురువులు చెప్పినట్లు నడుచుకోవడం వంటి విషయాలపై విద్యార్థులతో ఆయన మాట్లాడారు. అమ్మాయిలు ప్రకృతి లాంటి వారని, వారి యొక్క బాగోగులు చూడడం సమాజం బాధ్యత అని, పిల్లలు ఏ తప్పు చేసినా అది తల్లిదండ్రులకు తీరని బాధను కలిగిస్తుందని, తల్లిదండ్రులను బాధించే ఏ పనిని కూడా విద్యార్థులు చేయకూడదని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత చదువులు చదివిన మేధావులు ఉపాధ్యాయులుగా ఉన్నారని వారి సేవలను విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవాలని హితవు పలికారు. ఎటువంటి ఇబ్బందులు వచ్చినా 100కి ఫోన్ చేయాలని ఆయన కోరారు. మంచి విద్యార్థుల వల్ల దేశానికి, సమాజానికి, కన్న తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పించిన గురువులకు మేలు జరుగుతుంది అని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# తవ్వారిపల్లె గ్రామంలో రీసర్వే పరిశీలన



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** తవ్వారిపల్లె గ్రామంలో మూడో విడత రీ సర్వే ప్రక్రియలో భాగంగా విజయవాడ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ కార్యాలయం నుండి డిప్యూటీ డైరెక్టర్ సందర్శించారు. గ్రామంలో జరుగుతున్న రీసర్వే పనులను పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ రైతులకు రీసర్వే విధానాలు, ప్రయోజనాలు, అనుసరించాల్సిన నిబంధనలు, భూమి రికార్డుల ఖచ్చితత్వం గురించి అవగాహన కల్పించారు. రీసర్వే ద్వారా భూసరిహద్దుల స్పష్టత, వివాదాల నివారణ, పాత రికార్డుల సవరణ వంటి లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్-ఎలో, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్,మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

## సంఘాలను బలోపేతం చేయడమే లక్ష్యం




తొండూరు మేజర్‌న్యూస్ : మండలంలోని సంఘాలను బలోపేతం చేయడమే ముఖ్య ఉద్దేశ్యం అని వెలుగు ఏపీఎం వెంకటనారాయణ అన్నారు. ఈరోజు తొండూరు మండల సమాఖ్య భవనం నందు మహాసభ జరగడం జరిగింది. ఈ సమావేశంలో 2024 మరియు 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన కార్యక్రమాల పైన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అంతేకాకుండా మండల సమాఖ్య పదాధికారులను ఎంపిక చేయడం జరిగింది. ఈసమావేశం లో అధ్యక్షులు. కార్యదర్శి. కోశాధికారి. లనుఎన్నుకోవడం జరిగింది. 1. అధ్యక్షురాలు బీ రవి కుమారి తొండూరు, 2. కార్యదర్శి : రమాదేవి కోరవానిపల్లి, 3. కోశాధికారిబీ వరలక్ష్మి ఇనగలూరు, ఎంపిక చేయడం జరిగింది. కార్యక్రమంలో మండలంలోని మండలంలోని అన్ని గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది. ఈకార్యక్రమంలో వెలుగు ఏపీఎం వెంకటనారాయణ LC నాగార్జున సీసీ లు జిలాని భాష వీర మోహన్ ఆంజనేయులు అకౌంటెంట్ హరి మొదలగువారు పాల్గొన్నారు.

## మహిళల భద్రతపై వెలుగు మహిళల ర్యాలీ




కలసపాడు మేజర్‌న్యూస్: సమాజంలో నేటికీ మహిళల భద్రతకు సంబంధించి ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ చూపడం లేదని, ప్రభుత్వము మహిళల భద్రతపై లింగ సమానత్వం మహిళా నాయకత్వం సమాన హక్కులు సమాన అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ మంగళవారం పురవీధులలో ర్యాలీ నిర్వహించారు అనంతరం మండల కేంద్రమైన కలసపాడు వెలుగు కార్యాలయం నందు జరిగిన సమావేశంలో ఎ పి ఎం సుబ్బరాయుడు వెలుగు కోఆర్డినేటర్ లు, మేరమ్మ, కే. భాస్కర్, అకౌంటెంట్ సామేలు పలువురు సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపిఎం సుబ్బరాయుడు మాట్లాడుతూ నేటి సమాజంలో ఉద్యోగులకు సమాన హక్కులు సమాన అవకాశాలు, లింగ సమానత్వం , మహిళా నాయకత్వం తో పాటు మహిళలకు భద్రతపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వెలుగు సిబ్బంది యొక్క సమస్యల పరిష్కారం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో వి.ఓ.ఏ.లు, సి.సీ.లు మహిళలు పాల్గొన్నారు.

## లింగ వివక్ష నిర్మూలనకు కృషి చేయాలి

### ఏపిఎం వెంకటేశ్వర రావు




వేంపల్లె మేజర్‌న్యూస్: లింగ వివక్ష నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని మండల సమాఖ్య ఏపిఎం వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు. మంగళవారం కేంద్ర మంత్రి జెండర్ కాంపెయిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో సమీక్షా కార్యక్రమంలో సమాఖ్య సభ్యులు, సిబ్బంది, జెండర్ సబ్ కమిటీ సభ్యులు వీక్షించారు. అలాగే లింగ సమానత్వం, మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు, నాయకత్వం, దేశ ఆర్థిక అభ్యున్నతికి మానవహారం ఏర్పడి జెండర్ ప్రతిజ్ఞ, ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఓబి సభ్యులు లక్ష్మిప్రసన్న, శివకుమారి, జెండర్ సబ్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బమ్మ, సునంద, సీసీ లు రామలింగయ్య, అనిల్, బాబు, జయలక్ష్మి, సదాశివుడు, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా, టీడీపీలు రైతు శత్రువులు - చంద్రన్న..పంచ సూత్రాలు ఎందుకన్నా?

వేంపల్లె మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని వైకాపా, టీడీపీలు రైతు దుష్మన్ పార్టీలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. రైతుల విషయంలో ఆ రెండు పార్టీలవి మాటలే తప్ప చేతలు లేవని, వైకాపా ప్రభుత్వం అరచేతిలో వైకుంఠం చూపిస్తే, చంద్రబాబు ప్రభుత్వం కైలాసం చూపిస్తోందని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం కూటమి నిర్వహిస్తున్న రైతన్న మీ కోసం ప్రచార కార్యక్రమం తప్ప మరేమీ కాదన్నారు. గిట్టుబాటు ధర కల్పించమని రైతులు వేడుకుంటుంటే, పంచ సూత్రాలు బోధిస్తామని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఏ పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు దిక్కుతోచని స్థితిలో లబోదిబో అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని రైతు పండించిన పంట లను కొని ఆదుకోవాల్సిన అవసరం ఉందని, కానీ దురదృష్టవశాత్తు ఆ పని చేయడం లేదని విమర్శించారు. ఎరువుల ధరల నియంత్రణ, యూరియా కొరత నివారించడంలో పూర్తి వైఫల్యం, పంట నష్ట పరిహారం అరకొర, సున్నావడ్డీ, పావలావడ్డీ పథకాన్ని నీరుగార్చారన్నారు. ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామన్నారు..ఇప్పటికీ అతిగతి లేదన్నారు. రైతుల విషయంలో మాటలు కట్టిపెట్టి వీరిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, నాగరాజు, రమణ పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో వి.కొత్తపల్లెలో శ్రీయల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠా : ఎంపీ అవినాష్ రెడ్డి ప్రత్యేక పూజలు

వేముల మేజర్‌న్యూస్ : వేముల మండల పరిధిలోని స్థానిక వి.కొత్తపల్లె గ్రామంలో కొలువైన శ్రీరేణుకా యల్లమ్మతల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం దాదాపు మూడు రోజులపాటు అనగా నవంబర్ 24వ తేదీ నుండి 26 తేదీ వరకు నిర్వహించగా..మంగళవారం ఉదయం భక్తిశ్రద్ధలతో,వైభవంగా కొనసాగింది. ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి,మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి,జడ్పీటీసీ కోకటం వెంకట బయపురెడ్డి,మండల పరిశీలకుడు లింగాల రామలింగారెడ్డి,మాజీ పిసిబి డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డిలు హాజరుకావడంతో గ్రామంలో సందడి వాతావరణం మొదలయ్యింది. మహోత్సవ ప్రాంగణానికి చేరుకున్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు,అర్చకులు పూర్ణ కుంభం తో ఘనంగా స్వాగతం పలికారు.ఆయన రాకతో భక్తులు భారీగా తరలివచ్చి ఆనందం వ్యక్తం చేశారు.పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీకి అర్చకులు గడియారం కిరణ్‌కుమార్ శర్మ ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు.అనంతరం ఎంపీ మాట్లాడుతూ..“యల్లమ్మతల్లి ఆశీస్సులతో వి కొత్తపల్లి, వేముల మండలం అభివృద్ధి మరింత వేగం దాల్చాలి” అని ఎంపీ ఆకాంక్షించారు.అలాగే భక్తులను పలకరిస్తూ.. పిల్లలు,గ్రామ ప్రజలు మరియు అభిమానులు ఆయనతో ఫోటోలు దిగుతూ ఆనందాన్ని వ్యక్తపరిచారు.మంగళవారం నాడు ఉదయం మహాస్నపనం,ఆవాహిత దేవతాహోమాలు, లక్ష్మీనారాయణ హోమాలు నిర్వహించారు.ఆలయ అర్చకుడు గడియారం కిరణ్‌కుమార్ శర్మ నేతృత్వంలో నివేదన,మంగళహారతులు నిర్వహించగా భారీగా భక్తులు పాల్గొన్నారు. ఉదయం కోలాటం,మధ్యాహ్నం గ్రామోత్సవం,సాయంత్రం శయ్యాదివాసం, ధాన్యాదివాసం,పుష్పాదివాసం కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా జరిగాయి.

**నేడు ప్రతిష్ఠా కార్యక్రమాలు..**

ఈరోజు ఉదయం ప్రతిష్ఠా హోమాలు,9:10 గంటలకు శుభ ధనుర్లగ్న పుష్కరాంశంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ జరగనుంది.అనంతరం కణ్వాయాసం, బింబన్యాసం,నేత్రన్యాసం,పూర్ణాహుతి,కుంభాభిషేకం,కంకణ విసర్జన నిర్వహిస్తారు.రాత్రి 8 గంటలకు మదనపల్లె బృందం యల్లమ్మతల్లి చరిత్ర వినిపించనుంది.అయితే ఈ మూడు రోజుల మహోత్సవంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కార్యనిర్వాహకులు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్ రెడ్డి,సర్పంచ్ శ్రీనివాసులు,బండల కొండారెడ్డి నాయకులు కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



## విద్యార్థి రోహిత్ పార్థివ దేహానికి నివాళులు




కడపటౌన్ , మేజర్‌న్యూస్: నగరంలోని 5 వ డివిజన్ అశోక్ నగర్ నివాసి గెంటెం రోహిత్ కుమార్ వాటర్ గండి పెన్నా నదిలో మృతి చెందడం అత్యంత బాధాకరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరిగాళ్ళ శాంతయ్య,వారి కుమారుడు ఎన్.సాగర్ రు విచారం వ్యక్తం చేశారు.రోహిత్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వారి తల్లి రమాదేవి, తండ్రి, బంధుమిత్రులకు మనోధైర్యం ఇవ్వాలని ఆ దేవుని ప్రార్థించారు. నిత్యం వాటర్ గండి పెన్నా నదిలో చావు కబుర్లు రావడం అత్యంత విషాదకరం.దీనిపై సమగ్ర చర్చ జరిగి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఇసుక అక్రమ తవ్వకాలతో ఏర్పడిన భారీ లోతైన గుంతల వలన, సరైన పోలీస్ పహారా,రక్షణ గోడ లేకపోవడం వలన, వినోదం కొరకు ఎటువంటి ఏర్పాట్లు లేకపోవడం వలన తగు కారణాలతో ఇలాంటి ప్రమాదాలు సంభవించడం దురదృష్టకరం అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం దీనిపై దృష్టి సారించాలని కోరుకుంటున్నా ము. భవిష్యత్తులో ఇటువంటి నివారకరక సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి విన్నవించారు. వర్షాకాలం సమయంలో వాటర్ గండి దగ్గర, చెన్నూరు మండలం సంబంధించిన పోలీస్ శాఖ వారు ఒక పోలీసు ని రక్షణ గా ఉంచి,ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు

## ఎమ్మెల్సీని కలిసిన పులి సునీల్ కుమార్


### వైసిపి ఎస్సీ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియామకం

పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కడప జిల్లాకు చెందిన పులి సునీల్ కుమార్ ఎస్సీ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన సందర్భంగా మంగళవారం పోరుమామిళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్లు సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, కాశినాయన మండల అధ్యక్షులు హనుమంతు రెడ్డి, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు రాళ్లపల్లి నరసింహులు, గాజుల పల్లె రవిచంద్ర రెడ్డి, మనీ, పార్టీ నాయకులు కల్లూరి రామిరెడ్డి, బిజీ వేముల పుల్లారెడ్డి, షేక్ మస్తాన్, నారాయణరెడ్డి, హరిచంద్ర రెడ్డి, హుస్సేన్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆలయాభివృద్ధికి కృషి చేస్తాం

**కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మండలంలోని నందిపల్లి గ్రామంలో వెలసిన నందీశ్వర ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. మంగళవారం నందిపల్లి గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఆలయాన్ని సందర్శించారు. అనంతరం సంబంధిత ఆలయ పనులను పరిశీలించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ఎంపీ వైఎస్ అవినాష్ ని శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డితో కలిసి ఆలయానికి సంబంధించి పలు సలహాలు సూచనలు చేశారు. ఎల్లవేళలా తనవంతు సహాయ సహకారాలు ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సులోచనమ్మ, వేంపల్లె మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, వేముల పరిశీలకుడు రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లింగ సమానత్వం పోస్టర్‌ను ఆవిష్కరించిన డిఆర్ డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి




**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** సమాజంలో స్త్రీలు కూడా పురుషులతోపాటు సమాన హక్కులు కలిగి ఉండాలని డిఆర్ డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి అన్నారు. 'స్థిరమైన రేపటి కోసం ఈరోజు లింగ సమానత్వం' అనే అంశంపై మండల కేంద్రమైన వెలుగు కార్యాలయంలోఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్ 25నుంచి డిసెంబర్ 23 వరకు వరకు మహిళకు పురుషులతో సమాన హక్కులు ఉండాలని, గృహ హింస, మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలనే ఉద్దేశ్యంతో మండల స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి, డిపిఎంబిఎల్ ధనుంజయ, ఏపీఎం శైలజ, సీసీలు, ఎస్ హెచ్ జి సభ్యులు పాల్గొన్నారు.

# సాగులో సాంకేతికత పెరగాలి

**జడ్పీ సీఈవో ఓబులమ్మ**




**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** పంటలసాగులో ఆధునిక పద్ధతులను అందిపుచ్చుకు నేందుకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని నియోజక వర్గ ప్రత్యేక అధికారి కడప జడ్పీ సీఈవో సి.హెచ్ ఓబులమ్మ అన్నారు. మంగళవారం కొర్రపాడు గ్రామంలో రైతన్న మీకోసం నిర్వహిస్తున్న రైతు కుటుంబాల సర్వే ను జెడ్పి సీఈవో పరిశీలించారు సర్వే పారదర్శకంగా ఉండాలని సిబ్బందికి సూచించారు అక్కడఉన్నరైతులతోమాట్లాడారు లాభసాటి పంటలను సాగు చేయాలన్నారు తద్వారా రైతులకు ఆదాయం పెరిగే విధంగ ఉంటుందన్నారు గ్రామాల్లో పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు ప్రభుత్వం ద్వారా రాయితీతో పనిముట్లు బిందు సేద్యం పరికరాలు డ్రోన్లను రైతులకు అందించి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు మద్దతు ధరతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవను అందజేయడం జరుగుతుందని వివరించారు వ్యవసాయ అధికారులే కాకుండా మిగతా అనుబంధ రంగాల అధికారులు రైతులకు సహకారం అందించాలన్నారు ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు డి ఎల్ డి ఓ రామాంజనేయులు గ్రామ సర్పంచ్ శ్రీనివాసుల రెడ్డి మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణారెడ్డి ఎంపీడీవో రామనాథరెడ్డి డిప్యూటీ ఎంపీడీవో షాకిర్ అలీ ఖాన్ గ్రామ రెవెన్యూ అధికారి అశోక్ కుమార్ గ్రామ పంచాయతి కార్యదర్శి రామంజునమ్మ గ్రామ వ్యవ సాయ సహాయకులు బేబీ సచివాలయం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# రెడ్డి పల్లెలో 'రైతన్న మీకోసం' కార్యక్రమం



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం లోని రెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం అట్లూరు వ్యవసాయ అధికారి రామకృష్ణయ్య ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి కడప జెడిఎ డాక్టర్ బి.చంద్రనాయక్ పాల్గొని గ్రామంలోని ఇంటింటికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు అన్నదాత సుఖీభవ, పి.ఎం. కిసాన్‌డబ్బులు అందరికీ అందాయా ఇంకా ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న అన్ని రకాల రైతు పథకాల ప్రయోజనాలు వివరించారు రైతు పై భారం తగ్గించి, సాగును లాభసాటిగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం పలు కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోందని అన్నారు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ సహకారం అనే పంచసూత్రాల ద్వారా రైతుల సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ లక్ష్యాల అమల్లో భాగంగానే 'రైతన్న మీకోసం' కార్యక్రమం ప్రభుత్వం ప్రారంభించిందని జరగబోయే రోజుల్లో ఒక ప్రణాళికతో రైతుల సమస్యలను తీర్చేందుకు ఇంటింటికి అధికారులు వచ్చి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారాలు అందించే దిశగా పనిచేస్తామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ వి వెంకట సుబ్బయ్య, అట్లూరు వ్యవసాయ అధికారి జి.రామకృష్ణయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సీమ అభివృద్ధి కోసం జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి కడప ఏంపి అవినాష్ రెడ్డికి ఆర్ఎస్ఎఫ్ ఆహ్వానం



పులివెందుల మేజర్‌న్యూస్: కడప ఉక్కు పరిశ్రమ, మెడికల్ విద్యను ప్రయివేట్ చేయడం, కడప బెంగళూరు రైల్వేలైన్ పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నామని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ పేర్కొన్నారు. రాయలసీమ అభివృద్ధి కోసం జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి కడప ఎంపి అవినాష్ రెడ్డిని ఆహ్వానించి నట్లు ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ అన్నారు. ఈ సమావేశామని, నిర్మాణం పూర్తతే చదువుకున్న విద్యార్థులు బెంగళూరు చెన్నై హైదరా బాద్ కు వలస వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. అదేవిధంగా వైద్య విద్య ను ప్రయివేట్ పరం చేస్తూ పిపిపి విధానం తెచ్చారాని, దీని ద్వారా వైద్య విద్య ఖరీదై పేద, మధ్య తరగతి విద్యార్థులు చదవలేరని అన్నారు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఈ కళాశాలల్లో వైద్య విద్య చదవ్వాల్సి వస్తుంద న్నారు. అదేవిధంగా పేద మధ్యతరగతి ప్రజలు ఇక్కడ వైద్యం కొనుక్కోవాల్సిన పరిస్థితి అన్నారు. కడప నుండి బెంగళూరుకు రైల్వే లైన్ నిర్మాణంపై మాట్లాడగ, కర్ణాటక రాష్ట్రంలో భూసేకరణ లో పూర్తి నిర్లక్ష్యం వలన రైల్వే లైన్ ను కడప పులివెందుల పుట్టపర్తి రూట్ లోను, ముద్దనూరు, పులి వెందుల, ముదిగుబ్బ పుట్టపర్తి రూట్లో బెంగళూరుకు చేయాదనికి ప్రత్తిపాదించారని చెప్పారు. అదేవిధంగా కడప రాయచోటి మదనపల్లి రైల్వే లైనకు భూసేకరణ జరుగుతుంది కాబట్టి ఆవిదంగా రైల్వే లైన్ కు కేంద్రం పై వత్తిడి చేయాలని ఆర్ఎస్ఎఫ్ ఓబులేసు యాదవ్ కోరారు..

## కడప-రాయచోటి రోడ్డులో ఘోర ప్రమాదం, మహిళ మృతి





**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** కడప రాయచోటి రోడ్డులో మద్దిమడుగు గ్రామం దాటి కొద్దిదూరం వెళ్లిన చోట ఈరోజు సాయంత్రం సుమారు 7:30 నుంచి 8 గంటల మధ్యలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆటో మరియు కంటైనర్ లారీ ఒకదానికొకటి ఢీకొన్న ఈ ప్రమాదంలో చింతకొమ్మదిన్నె మండలం అంగడి వీధికి చెందిన షేక్ కరీమున్నీసా అక్కడికక్కడే మృతి చెం దారు. ఆటో రాయచోటి వైపు ప్రయాణిస్తుండగా, కంటైనర్ లారీ రాయచోటి నుంచి కడపవైపు వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రమాదంలో కరీమున్నీసా భర్తకు, ఒక చిన్నారికి గాయాలు కావడంతో రిమ్స్ ఆసు పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ దుర్ఘటన ప్రాంతంలో తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# వైసిపి విధేయుడు దర్బార్ ఆకస్మిక మృతి

**దర్బార్ అంత్యక్రియలకు పది వేలు ఆర్థిక సహాయం చేసిన వైసీపీ ఎస్ఈసి సభ్యుడు సత్యసాయినాథ్‌శర్మ**



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : కమలాపురం నియోజకవర్గంలో వైసీపీకి వీర విధేయుడు జగన్మోహన్ రెడ్డికి అపార భక్తుడు వైసిపి పార్టీకి అహర్నిశలు వెన్నంటి ఉండి కష్టపడి పనిచేసిన స్వచ్ఛంద కార్యకర్త బత్తల దర్బార్(36) మంగళవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందాడు. కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన బత్తల దర్బార్ వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు.. వైయస్సార్ కుటుంబానికి వీర విధేయుడు.దివంగత వైయస్సార్, ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి దర్బార్‌కు వల్లమాలిన అభిమానం వైయస్ కుటుంబం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడేంత గుణాన్ని కలిగి, వారి మీద వీరాభిమానాన్ని పెంచుకున్నాడు.వేల రూపాయలు తన సొంత ఖర్చులతో వైయస్సార్ విగ్రహాన్ని తెచ్చి తుమ్మలూరు క్రాస్ వద్ద ఏర్పాటుచేసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మీద ఉన్న విధేయతను చాటుకున్నాడు. వైసిపి వీరాభిమాని దర్బారు మృతి చెందిన విషయాన్ని తన అభిమానుల ద్వారా తెలుసుకున్న వైసిపి రాష్ట్ర ఎస్ఈ.సి. సభ్యుడు సత్య సాయినాథ్‌శర్మ తుమ్మలూరులోని దర్బార్ స్వగృహానికి మంగళవారం సాయంత్రం వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దర్బార్‌కుటుంబ పరిస్థితి తెలుసుకొని అప్పటికప్పుడు అంత్యక్రియల ఖర్చులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈమేరకు దర్బారు తండ్రి బత్తల నాగరాజుకు ధైర్యం చెప్పి పిల్లలను దగ్గరకు తీసుకొని ఓదార్చారు. దర్బార్ కుటుంబానికి వైసీపీ పార్టీ అండగా ఉంటుందన్నారు. వారి పిల్లల భవిష్యత్తు కోసం తమ వంతు సహాయం చేస్తామని ఆయన పేర్కొన్నారు. కుటుంబ సభ్యులంతా అధైర్య పడకుండా ఉండాలన్నారు. ఆయనతోపాటు రామ్మోహన్ రెడ్డి ఇంద్రారెడ్డి ,జనార్దన్ రెడ్డి, మల్లారెడ్డి, పద్మనాభరెడ్డి, హరి, వెంకట సుబ్బయ్య ,పవన్, ఇంద్రసేనారెడ్డి, పెద్ద పుల్లారెడ్డి, రవీంద్ర రెడ్డి పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతకే రైతన్న మీకోసం కార్యక్రమం

**శాస్త్రవేత్తలు కే.సునీల్ కుమార్, మాధురి**



**కమలాపురం, మేజర్‌న్యూస్:** రైతుల అభ్యున్నతకే రైతన్న మీకోసం కార్యక్రమం ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని శాస్త్రవేత్తలు కే సునీల్ కుమార్, వి, మాధురి అన్నారు.సంబటూరు పాచికులపాడు మీరాపురం గ్రామాలలో శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మరియు వాటి అనుబంధ శాఖల యొక్క స్కీములను మరియు రైతన్న మీకోసం కార్యక్రమం యొక్క ముఖ్య సూత్రాలైన నీటి భద్రత దిగబడి ఆధారిత పంటలను గూర్చి మరియు వ్యవసాయ రంగంలోని టెక్నాలజీలను ఏ విధంగా రైతుకు ఉపయోగపడతాయో తెలియజేయడమైనది. అన్నదాత సుఖీభవ మరియు పిఎం కిసాన్ డబ్బులు ఎవరికైతే జమ కాలేదో ఆ రైతుల వివరాలను సేకరించినారు . ఉద్యాన పంటలను ఆసక్తిగల రైతులు పండించుటకు ఉద్యానవన శాఖ వివిధ స్కీములను గూర్చి వివరించినారు. రసాయనిక ఎరువులు మరియు పురుగు మందుల వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా స్థానం నుంచి ప్రధాన శాస్త్రవేత్త కె.సునీల్ కుమార్ , సీనియర్ శాస్త్రవేత్త, వి. మాధురి, సాయిల్ సైంటిస్ట్ యాస్మిన్, కృషి విజ్ఞాన కేంద్రం , శాస్త్రవేత్త శిల్పకళ, , వ్యవసాయ సహాయక సంచాలకులు నరసింహారెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి, పిఏ నాగభూషణ్ రెడ్డి, సంబటూరు గ్రామ సర్పంచ్ ఎల్లారెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకురాలు ప్రసన్న, మరియు రైతులు పాల్గొన్నారు.

## రోహిత్ పార్థివదేహానికి నివాళులు అర్పించిన నల్లకదిరిగాళ్ల శాంతయ్య



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ కడప జిల్లా ,5,డివిజన్ అశోక్ నగర్ నివాసి వాటర్ గండి పెన్నా నదిలో గెంటం రోహిత్ కుమార్, ఇంటర్ ఫస్టియర్ చనిపోవడం బాధాకరం రోహిత్ పార్టీ దేహానికి పూలమాలవేసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరిగాళ్ళ శాంతయ్య కుమారుడు ఎన్ సాగర్ పూలమాలవేసి నివాళులర్పించారు వారి తల్లికి తండ్రికి మరియు బంధుమిత్రులకు మనోధైర్యం కనిపించాలని ఆ దేవుని ప్రార్థించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్ఎస్ఎల్ కన్వీనర్ ఇన్ శాంతయ్య మాట్లాడుతూ, నిత్యం వాటర్ గండి పెన్నా నదిలో చావు కబుర్లు రావడం అత్యంత విషాదకరం దీనిపై సమగ్ర చర్చ జరిగి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది, ఇసుక అక్రమ తవ్వకాలతో ఏర్పడిన భారీ లోతైన గుంతల వలన, సరైన పోలీస్ పరిహార గోడ లేకపోవడం వలన, వినోదం కొరకు ఎటువంటి ఏర్పాట్లు లేకపోవడం వలన తగు కారణాలతో ఇలాంటి ప్రమాదాలు సంభవించడం దురదృష్టకరం, జిల్లా అధికార యంత్రం దీనిపై దృష్టి సారించాలని కోరుకుంటున్నా ము, భవిష్యత్తులో ఇటువంటి నివారకరక సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి అని కదిరిగల శాంతయ్య డిమాండ్ చేశారు.



## కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

### ఏఎస్‌వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఓబయ్య

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రాయలసీమ వ్యాప్తంగా ఉమ్మడి జిల్లాలు కడప,కర్నూల్ ,అనంతపురం,చిత్తూరు జిల్లాలలో కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా షాపింగ్ కాంప్లెక్స్ లలో అపార్ట్మెంట్లలో జననివాస స్థలాలలో ఎటువంటి పార్కింగ్ ప్లేస్ కానీ విద్యార్థులకు సరిపడు వాష్రూమ్స్ కానీ మానసికంగా శారీరక శ్రమ కోసం గేమ్స్ వ్యాయామం వాటి కోసం ఎటువంటి ప్లేగ్రౌండ్ లేకుండా విద్యార్థులకు ఫిజికల్ ఎడ్యుకేషన్ కల్పించకుండా విద్యార్థులను మానసికంగా ఐఐటి, నీట్, జేఈఈ మెయిన్స్ అని విద్యార్థులను గోడలకే పరిమితం చేస్తూ ప్రైవేవీ కల్పించకుండా విద్యార్థులను రోగులుగా తయారు చేస్తున్నారన్నారు. ఫైర్ సేఫ్టీ రూల్స్ ప్రకారం కళాశాలలో ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే కనీసం అంబులెన్స్ వెళ్లే దానికి కూడా చోటు లేని పరిస్థితి అవుట్ ఇన్ రహదారులు లేని భవనాలలో నడుపుతూ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. మరికొన్ని కళాశాలలు ఒక చోట పర్మిషన్ తెచ్చుకుని మరొక చోట నడుపుతూ ఐఐటి, నీట్, జేఈఈ మెయిన్స్ అని పెద్ద పెద్ద బ్యానర్లు వేసుకొని లక్షల రూపాయలు విద్యార్థుల దగ్గర దండుకుంటున్నారని ఏ ఒక్క కళాశాలలో కూడా కనీసం ఇద్దరి స్టూడెంట్స్ కూడా ఐఐటి నీట్ వంటి వాటిలో సీట్లు రావడం లేదంటే కళాశాల యజమాన్యాలు ధనార్జన ధ్యేయంగా చేసుకొని విద్యార్థులను మోసం చేస్తున్నారని వీటిని నియంత్రించాలని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల దగ్గర ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు కాకుండా రకరకాల ఫీజులు వసూలు చేస్తున్నారని వారన్నారు. పై తెలిపిన వాటన్నిటిపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు.



## 'ఎలిమినేషన్ అఫ్ విఓలెన్స్ ఎగైనెస్ట్ విమెన్' అనే అంశంపై అవగాహన

### జూనియర్ సివిల్ జడ్జి ఎస్,మధుసూదన్ రావు

కమలాపురం మేజర్‌న్యూస్ : మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ, కమలాపురం వారి ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన జూనియర్ సివిల్ జడ్జి ఎస్. మధుసూధన్ రావు మాట్లాడుతూ, మహిళల హక్కులు, గౌరవం, సమాజ నిర్మాణంలో వారి పాత్రపై ప్రత్యేకంగా వివరించారు. కార్యక్రమంలో భాగంగా, మహిళలపై హింస ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న గృహహింస, లైంగిక దాడులు, వేధింపులు, బాల్యవివాహాలు, సైబర్ హింస వంటి అనేక రకాల హింస మహిళల ఎదుగుదలకు అడ్డంకులని వారు అన్నారు. స్త్రీ ఏ వయస్సులో ఉన్నా, ఏ రూపంలో ఉన్నా, ఆమెలో తల్లితనం సహజంగా నిండి ఉంటుంది అని, ప్రతి ఒక్కరూ స్త్రీలో అమ్మని చూసుకోవాలని, మహిళల ప్రేమ, త్యాగం, సహనం ఇవే సమాజాన్ని నిలబెట్టే నిజమైన శక్తులు అని అన్నారు. అలాగే, కుటుంబ వ్యవస్థలో మహిళలు పోషించే పాత్ర అత్యంత కీలకమైందని, మహిళల చైతన్యం పెరుగితే కుటుంబం, సమాజం రెండూ మారుతాయని జడ్జి పేర్కొన్నారు. మహిళల భద్రత కోసం దేశంలో అనేక ప్రత్యేక చట్టాలు ఉన్నాయని, ఇవి ప్రతి మహిళకు తెలుసుకోవడం అవసరమని, వాటిని ఇతర మహిళలకు కూడా తెలియజేయాలని ఆయన సూచించారు. హక్కులపై అవగాహన ఉన్నప్పుడే మహిళలు ధైర్యంగా ముందుకు రాగలరని చెప్పారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ఉపాధ్యాయులు తమ విధుల్లో ఎదుర్కొంటున్న రోజువారీ సమస్యలను, పాఠశాలల్లో బాలికలు ఎదుర్కొనే ఇబ్బందులను జడ్జి దృష్టికి తీసుకువచ్చారు. ఉపాధ్యాయుల అభిప్రాయాలకు స్పందిస్తూ జడ్జి , మన కళ్ల ముందే జరిగే తప్పులను చూసీ చూడనట్టు వదిలేయడం సమాజానికి మంచిది కాదు అని, అన్యాయం ఎక్కడ జరిగినా దాన్ని అడ్డుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని, ఎటువంటి పరిస్థితులు వచ్చినా ధైర్యంగా ముందుకు రావాలి అని అన్నారు. అలాగే, ఇలాంటి సందర్భాల్లో కోర్టు ప్రజలకు తోడుగా నిలుస్తుంది అని, న్యాయం కోసం ముందుకు వచ్చే ప్రతి బాధితుడికి, ప్రతి మహిళకు న్యాయవ్యవస్థ అండగా ఉంటుంది అని హామీ ఇచ్చారు. మహిళలు ధైర్యంగా ముందుకు వస్తే కుటుంబాలు, విద్యాసంస్థలు, సమాజం మొత్తం మారుతుందని, మహిళల పాత్ర%-%విలువలు సమాజ అభివృద్ధికి పునాది కాగలవని జడ్జి గారు ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల ఎస్. మహేశ్వర రెడ్డి, సి. గురువయ్య, బి. ఉదయ్ కిరణ్, ఆర్. మహేశ్వర రెడ్డి, కె. నరసింహ రెడ్డి, కోర్టు సిబ్బంది, కమలాపురం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## నేడు వేల్పులకు మాజీ సీఎం జగన్ రాక

**వేముల మేజర్‌న్యూస్ :** వేముల మండలంలోని స్థానిక వేల్పుల గ్రామానికి నేడు వైకాపా అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రానున్నారు. నేడు అనగా బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు పులివెందుల పట్టణంలోని ఆయన నివాసం నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి వేముల మండలం వేల్పుల గ్రామానికి చెందిన మాజీ కడప జిల్లా గ్రంధాలయ ఛైర్పర్సన్ లింగాల ఉషారాణి, వైకాపా మండలం పరిశీలకుడు లింగాల రామలింగారెడ్డి (వేల్పుల రాము) దంపతుల కుటుంబ సభ్యులతో మమేకం అవ్వనున్నారు. అనంతరం అలాగే స్థానిక ప్రజలు రైతుల సమస్యలను అడిగి తెలుసుకోనున్నారు. అనంతరం 2.50గంటలకు వేల్పుల లింగాల రామలింగారెడ్డి ఇంటి నుంచి బయలుదేరి భాకరాపురంలోని క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు.



## వైసీపీ శ్రేణులకు ముడమాల ప్రభాకర్ రెడ్డి పిలుపు

**అట్లూరు, మేజర్‌న్యూస్:** బద్వేల్ నియోజకవర్గ వైసీపీ సర్వసభ్య సమావేశం బయనపల్లె దగ్గర కడప - బద్వేల్ ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న బొజ్జిరెడ్డి కళ్యాణ మండపంలో రేపు మధ్యాహ్నం మూడు గంటలకు నియోజకవర్గ వైసిపి సర్వసభ్య సమావేశం జరుగుతుందని అట్లూరు మండల వైసిపి అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ కడప జిల్లా అధ్యక్షుడు పి రవీంద్రనాథ్ రెడ్డి, వజ్ర భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా, వైసిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం రాష్ట్ర వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి లు పాల్గొంటారని కావున రేపు బద్వేల్‌లో జరిగే సర్వసభ్య సమావేశానికి అట్లూరు మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## ప్రకాశ్ నగర్‌కు శ్మశాన రస్తా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తపల్లె పంచాయతీ నందు ప్రకాష్ నగర్ కాలనీకి స్మశాన రస్తా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కు మంగళవారం ప్రకాష్ నగర్ వాసులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రకాష్ నగర్ లో సుమారు 40 సంవత్సరాల నుండి హిందూ స్మశాన వాటికకు వెళ్లేందుకు దారి లేక చాలా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సుమారు 2 నెలల క్రితం ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిని కలిలి తెలపగా,స్వయంగా ఆయన, ఆయన తనయుడు టిడిపి కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి స్మశాన రస్తాను పరిశీలించి వెంటనే రెవెన్యూ, పంచాయతీ అధికారులను పిలిపించి రస్తా ఏర్పాటుకు కృషి చేశారని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డికి, టిడిపి కార్యదర్శి నంద్యాల కొండారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో ప్రకాష్ నగర్ వాస్తవ్యులైన ఖాసీం, శివ, తుపాకుల రసూల్, శంకర్, మురళి, వంశీ మరియు తదితర ప్రకాష్ నగర్ గ్రామ ప్రజలు వున్నారు.

## సరోగసి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి




**కడప టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె. నాగరాజు అధ్యక్షతన జిల్లా సరోగసీ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. కమిటీ సభ్యులు డాక్టర్ ఉమా మహేశ్వర్ కుమార్ డిఐఓ,జిల్లా పిసి, పిఎన్‌డిటి నోడల్ ఆఫీసర్, డాక్టర్ లక్ష్మీ షశీల గైనకాలజిస్ట్ జిజిహెచ్, డాక్టర్ వంశీధర్ పీడియాట్రిషియన్ జిజిహెచ్, డాక్టర్ వై. ప్రమోద రెడ్డి గైనకాలజిస్ట్ డెమో బృందం పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎ.ఆర్.టి. చట్టం, సరోగసీ చట్టం నియమాలు నియంత్రణ గురించి చర్చించారు. వైద్యులు సరోగసి చట్టం గురించి మరింత అవగాహన పెంపొందించుకోవాలని అధికారులు సూచించారు.

